

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా


Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 06 | సంచిక 222 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 09, జూలై 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్

# "ఫైనాన్స్ "దందా ప్రాణాలు తీస్తుంది

- లెక్కలేనంత వడ్డీతో ప్రజలను భూరెడి కొట్టిస్తున్నారు
- ప్రైవేట్ ఫైనాన్స్ ఆగడాలకు ప్రాణాలు తీసుకుంటున్న సామాన్యులు
- ఊహించని వడ్డీతో కాగితాలు రాసుకొని అప్పులు ఇస్తున్నారు ?
- 10 నుంచి 20 రూపాయల వరకు వడ్డీ రేటు పెరగడం పచ్చి దుర్మార్గం
- రాష్ట్రంలో అత్యధికంగా కొనసాగుతున్న ఏకైక దందా గిరి...గిరి..., చిట్టిల, వ్యాపారం
- ప్రభుత్వానికి పనులు చెల్లించకుండా ఫైనాన్స్ దందా నడుపుతున్నారు
- ఫైనాన్స్ అనుమతులు ఉంటున్నాయంటూ సామాన్య ప్రజల ప్రాణాలతో చెలగాటలాడుతారా
- తీసుకున్న డబ్బులు వడ్డీ రూపంలో చెల్లించకుంటే దాడులు చేయడం ప్రాణాలు తీయడం
- ప్రైవేట్ ఫైనాన్స్ దందాకు ఏం చక్కా సహకరిస్తున్న పోలీస్ ఐటి శాఖ అధికారులు
- సివిల్ విషయాలంటూ తోసిపుచ్చుతుండడంతోనే భయంకరమైన మోసాలు జరుగుతున్నాయి
- డాక్టర్ బరిగెల శివ






డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

సామాన్య ప్రజల ప్రాణాలతో చెలఘాటలాడుతున్న గిరి...గిరి... చిట్టిల,అధిక వడ్డీ వ్యాపారాన్ని రూపుమాపాలని డాక్టర్ బరిగెల శివ పిలుపునిచ్చారు.పది నుండి 20 రూపాయల వడ్డీతో ప్రజలకు డబ్బులు ఇవ్వడం తిరిగి చెల్లించని పక్షములలో వడ్డీతో సహా ఇచ్చిన డబ్బులను లెక్కలు చేసుకొని ఆస్తులు రాయించుకోవడం లాంటివి కోకోల్లలం జరుగుతున్నాయన్నారు.డబ్బులు తీసుకున్న బాధితులు తిరిగి చెల్లించలేని ఆర్థిక పరిస్థితులలో దాడులు చేస్తూ పీడిచ్చుకు తింటూ డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు.వడ్డీ డబ్బులతో పాటు అసలు డబ్బులను వసూలు చేయడానికి గ్యాంగులను ఏర్పాటు చేసుకొని నడిరోడ్లపై ఫైనాన్స్ దందాలు నడుపుతున్నారన్నారు.ప్రభుత్వ కార్యాలయాల అనుమతులు ఉన్నాయంటూ ఎక్కడ పడితే అక్కడ ఫైనాన్స్ కార్యాలయాలు నిర్మించుకొని వ్యక్తుల పేర్ల మీద బుక్కులు కొట్టిస్తూ వడ్డీల రూపంలో డబ్బులు ఇస్తూ దర్జాగా వ్యాపారం చేస్తున్నారన్నారు.ఫైనాన్స్ వ్యాపారం అనేది మోసమని తెలిసినప్పటికిని అత్యవసరమైన పరిస్థితులలో సామాన్యులు అప్పులను తీసుకోక తప్పడం లేదన్నారు.సామాన్యుల మనోభావాలను ఆసరా చేసుకొని అధిక వడ్డీ రూపంలో డబ్బులు ఇస్తూ వ్యాపారాలు చేస్తుండడం ఒకేత్తైతే మరోవైపు ఉద్యోగుల జీతభత్యాల ఏటీఎం కార్డులను దగ్గర పెట్టుకొని డబ్బులు ఇస్తూ వ్యాపారాలు చేస్తున్నారన్నారన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు అవినీతి అక్రమాలతో సంపాదించిన సొమ్మును ప్రైవేట్ వ్యక్తులను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ ఫైనాన్స్ కార్యాలయాలు నిర్మించుకొని బినామీ వ్యక్తులతో ఫైనాన్స్ కార్యాలయాలను అధికారికంగా నడిపిస్తున్నారన్నారు.రోజువారి గిరి గిరి నడిపే వ్యక్తులైతే మరి దారుణంగా తయారైపోయినారని వాళ్ల ఆగడాలకు హద్దులే లేవన్నారు.ప్రభుత్వాలకు పన్నులు చెల్లించకుండా అక్రమ పద్ధతిలో వడ్డీ వ్యాపారాలు కొనసాగిస్తున్న ఫైనాన్స్ ఆఫీసులు లెక్కించలేని విధంగా ఉన్నాయన్నారు.గల్లీకో ఫైనాన్స్ ఆఫీస్ ఏర్పాటు చేసుకొని మహిళలను,ఉద్యోగస్తులను సామాన్యులను టార్గెట్ చేసుకుంటూ ఫైనాన్స్ వ్యాపారాలను నడిపిస్తూ ఉండడాన్ని అన్ని ప్రభుత్వ ఉన్నత శాఖ అధికారులు సమర్థిస్తుండడం సమంజసం

- మిగతా 2లో..



## గురుకుల విద్యార్థులు అత్యంత మేధావులు

- గురుకుల విద్య ఎంతో అభివృద్ధి చెందాల్సి ఉంది
- పాఠశాల శిక్షణతో పాటు తల్లిదండ్రుల శిక్షణ తప్పకుండా అవసరం
- పేద విద్యార్థులకు మేలు చేకూర్చబడాలంటేస్ఫూర్తి మాత్రమే సరైనది
- విద్యార్థులు చెడు మార్గాలకు దూరంగా ఉండాలి
- సమాజాన్ని ఎక్కువ శాతం ప్రభావితం చేస్తున్నది అసాంఘిక కార్యకలాపాలే
- వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదస్ఫూర్తి మార్గంతో దూసుకుపోతున్నారు
- డాక్టర్ బరిగెల శివ

2

## శిక్షణ సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన పొందాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

డాక్టర్ బరిగెల శివ

2



## సవాళ్లతో సాధించేదేముంది

- 10 సంవత్సరాల పాలనను
- 18 నెలలపాలనతో పోలుస్తున్నారు
- రాజకీయంలో విమర్శలు ఉండాలి గాని పగలు, ప్రతికారాలు ఉండకూడదు
- చదువుకున్న మేధావులు రాజకీయాలను తప్పుతోవ పట్టించొద్దు
- కాంగ్రెస్ బీఆర్ఎస్ పాలనలను ప్రజలే నిర్ధారించుకుంటారు
- అర్థరహితమైన ఆలోచనలతో సమాజానికి మేలు జరగదు
- ప్రజల ఆలోచనలకు సరితూగే విధంగా సాగేదే ప్రజా పాలన
- గుంటీ స్వప్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు

8



## పర్వతగిరిలో ఉత్సవ భరితంగా మహిళా శక్తి సంబరాలు

- అంబరానంటిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు
- ఇందిరా మహిళా శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించాలి
- జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ
- వరంగల్-డిఆర్డిఏ అధికారి కౌసల్యా దేవి..

వివరాలు 2లో

జై భీమ్ POWER OF PEOPLE

# పర్వతగిరిలో ఉత్సవ భరితంగా మహిళా శక్తి సంబరాలు





**అంబరానంటిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు**

**ఇందిరా మహిళా శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించాలి**

**జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ**

**వరంగల్-డిఆర్డిఏ అధికారి కౌసల్యా దేవి..**

**(జై భీమ్ న్యూస్ పర్వతగిరి)**

పర్వతగిరి మండల కేంద్రంలో మంగళవారం పాల్గొని ప్రభుత్వ ఈనెల7నుండి16 వరకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాలను అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని జిల్లా డిఆర్డిఏ అధికారి కౌసల్యా దేవి వివో అధ్యక్ష కార్యదర్శులకు సూచించారు.మంగళవారం పర్వతగిరి మండల మహిళా సమైక్య కార్యాలయంలో ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాలు ఉత్సవ భరితమైన వాతావరణంలో ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జై భీమ్ సంస్థల ఫౌండర్,చైర్మన్ డాక్టర్,బరిగెల శివ మాట్లాడుతూ.. ఈ సృష్టికి మూలం మహిళలే మహిళల్ని ఒకప్పుడు వంటింటికే పరిమితం చేశారు కానీ ఇప్పుడు అంతరిక్షం అంచులను తాకి వస్తున్నారు ప్రతి ఒక్కరికి వారి మొదటి గురువు అమ్మే అని భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ మొదటి గురువు వారి భార్యగారైన రమాబాయి కూడా ఒక మహిళ అంతేకాకుండా భారత దేశంలో ప్రతి మహిళ చదువుకోవాలని చదువు నేర్పిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే కూడా ఒక మహిళ అని మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని ఈ ప్రపంచానికి మహిళలే మార్గదర్శకులని మహిళలు లేనిది ఈ సృష్టి లేదని ప్రభుత్వం ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించి సంవత్సరాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో మహిళా సమైక్యలకు ఆర్టీసీ బస్సులు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ పంపులు,మహిళా శక్తి క్యాంటీన్ల మొదలగు వాటి నిర్వహణ బాధ్యతలతో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ సంబరాల వేడుకల్లో స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ, లోను బీమా,ప్రమాద బీమా తోపాటు బస్సుల నిర్వహణ ద్వారా వచ్చిన లాభాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ మహిళా శక్తి ప్రత్యేక కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని అన్ని రంగాలలో సుస్థిరత సాధించాలని కోరారు. అనంతరం వివిధ వ్యాపార వాణిజ్య రంగాల్లో రాణిస్తున్న ఉత్తమ ఎంటర్ప్రైనర్లను శాలువులతో ఘనంగా సన్మానించారు.ఆటపాటల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డి ఆర్డిఓ అధికారి రేణుకా దేవి ఏపిఎం కృష్ణమూర్తి,ఏపీఓ సుశీల్ కుమార్,సీసీలు మండల సమైక్య అధ్యక్ష కార్యదర్శులు వివిధ గ్రామాల వివోఏల యూనియన్ మండల ప్రతినిధులు లెక్కల వివిధ గ్రామాల గ్రామైక్య సంఘాల అధ్యక్షులు వివోఏలు మండల సమైక్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన పొందాలి





**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి**

**డాక్టర్ బరిగెల శివ**

**పర్వతగిరి (జై భీమ్ న్యూస్)**

కృత్రిమ ఆభరణాల తయారీ శిక్షణ పొంది మహిళలు, ఆభరణాలను తయారు చేసి విక్రయించడం ద్వారా ఆర్థిక స్వావలంబన పొందాలని జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు.పర్వతగిరి మండల కేంద్రంలో మదర్ తెరిసా మండల సమాఖ్య ఆధ్వర్యంలో నాబార్డ్ వరంగల్ వారి సహకారంతో గ్రామాల మహిళలకు వారం రోజులుపాటు నిర్వహించే కృత్రిమ ఆభరణాలు తయారు చేయడంలో మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృత్రిమ ఆభరణాల తయారీ శిక్షణను సద్వినియోగం చేసుకొని, తమ స్వంతంగా ఆభరణాలను తయారు చేసి విక్రయించడం ద్వారా ఆదాయాన్ని పొందవచ్చని అన్నారు.గ్రామీణ మహిళలు ఆర్థికంగా స్వతంత్రులు కావడానికి ఇది ఒక మంచి మార్గమని అన్నారు. ఆభరణాల నమూనాలను ఎలా రూపొందించాలో మరియు వివిధ పదార్థాలను ఉపయోగించి ఆభరణాలను ఎలా తయారు చేయాలో కూడా నేర్పిస్తారని అన్నారు.శిక్షణ పొందిన వారికి, తమ ఉత్పత్తులను ఎలా విక్రయించాలో కూడా సూచనలు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కౌసల్యాదేవి,జెడ్పి సీఈవో రామిరెడ్డి,ఎల్డీఎం రాజు,డీఈవో జ్ఞానేశ్వర్ జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్ డాక్టర్, బరిగెల శివ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులు అత్యంత మేధావులు

**గురుకుల విద్య ఎంతో అభివృద్ధి చెందాల్సి ఉంది**

**పాఠశాల శిక్షణతో పాటు తల్లిదండ్రుల శిక్షణ తప్పకుండా అవసరం**

**పేద విద్యార్థులకు మేలు చేకూర్చబడాలంటేస్ఫూర్తి మాత్రమే సరైనది**

**విద్యార్థులు చెడు మార్గాలకు దూరంగా ఉండాలి**

**సమాజాన్ని ఎక్కువ శాతం ప్రభావితం చేస్తున్నది అసాంఘిక కార్యకలాపాలే**

**వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదస్ఫూర్తి మార్గంతో దూసుకుపోతున్నారు**

**డాక్టర్ బరిగెల శివ**

**రాయపర్తి (జై భీమ్ న్యూస్)**



గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు అత్యంత పరిజ్ఞానవంతులని జై బీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ కొనియాడారు.మంగళవారం రాయపర్తి మండల కేంద్రంలోని 'సోషల్ వెల్ఫేర్ స్కూల్లో స్ఫూర్తి అవగాహన కార్యక్రమం నిర్వహించబడగా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ బరిగెల శివ అధికారులను, విద్యార్థులను ఉద్దేశించి పలు అంశాలపై మాట్లాడారు.వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద విద్యార్థుల కోసం చేపడుతున్న స్ఫూర్తి కార్యక్రమం సమాజాన్ని ఎంతో ప్రభావితం చేస్తుందని ఆశ భావం వ్యక్తపరిచారు.విద్యార్థులు ఉజ్వలమైన భవిష్యత్తును నిర్మించుకొనుటకు చిన్నప్పటినుండే ఉన్నతమైన ప్రణాళికలతో చదువుపై శ్రద్ధ చూపాలన్నారు.ప్రభుత్వ విద్యను అత్యంత క్రమశిక్షణతో చదువుకొని సమాజంలోని సవాళ్లను అధిగమించి ముందుకు సాగుతూ తల్లిదండ్రులను విజయవంతలను చేయడం కోసం విద్యతో పాటు క్రమశిక్షణను పెంపొందించుకోవాలన్నారు.విద్యార్థుల కదలికలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా పసిగట్టాలని సూచించారు.సమాజంలో జరుగుతున్న ప్రతి సంఘటనలకు ఎక్కువగా ఆకర్షితులై జీవితాలను పాడు చేసుకోకూడదు అని తెలిపారు.తప్పుడు మార్గంలో నడుస్తుతున్న విద్యార్థులకు దూరంగా ఉండాలని సూచించారు.సన్మార్గంలో నడుచుకుంటూ ఉపాధ్యాయులు చెస్తున్న బోధనలను జాగ్రత్తగా పసిగట్టి వాటిపై మనసు కేంద్రీకరించి ఉన్నతమైన చదువులతో ముందుకు సాగుతూ జీవిత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు.పూర్తి మార్గాన్ని చక్కగా ఉపయోగించుకున్నట్లయితే విద్యార్థుల జీవితాల్లో ఎన్నో అద్భుతమైన మేలులను అందుకోవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత అధికారులు డిఆర్ఓ, డిఆర్డిఓ,అడిషనల్ అధికారిని రేణుక దేవి,ఎంఈఓ,బ్యాంకు మేనేజర్,గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సరిత వివిధ రకాల అధికారులు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# ఫైనాన్స్ 'దందా' ప్రాణాలు తీస్తుంది

మొదటి పేజీ తరువాయి

కాదన్నారు.ప్రజల ప్రాణాలతో చెలగాటలాడుతున్న ఫైనాన్స్ మాఫియాను కఠినంగా శిక్షించాలని తెలంగాణ పోలీస్ శాఖను కోరినారు.ఫైనాన్స్ ఆఫీసులలో ఆయా పేర్ల ఆధారంగా అకౌంట్స్ నంబర్లకు జత చేయబడిన ఆధార్ కార్డులను పరిశీలిస్తూ అక్రమంగా సంపాదిస్తున్న గిరి గిరి ఫైనాన్స్ చిట్ ఫండ్స్ లాంటి వ్యాపారాలపై ఐటి దాడులు జరిగించాలన్నారు.రోడ్లపై చిల్లర దందా గిరి గిరి ఫైనాన్స్ నడుపుతున్న ముఠాలపై పోలీసు అధికారులు ఉక్కుపాదం మోపాలన్నారు.ఇవ్వబడిన డబ్బులుతిరిగి చెల్లించకుంటే చివరకు ప్రాణాలను సైతం తీస్తున్నారన్నారు.సామాన్యుల మనోభావాలను ఆసరా చేసుకుని ఫైనాన్స్ రూపంలో డబ్బులు ఇస్తూ ఇండ్ల స్థలాలను ప్లాట్లను ఆస్తులను ఖరీదైన బంగారాలను జామిని రూపంలో రాయించుకుంటున్నారన్నారు.అధికారికంగా కొనసాగుతున్న చిట్ ఫండ్స్ దందా కస్టమర్లను విపరీతమైన ఇబ్బందులకు గురి చేస్తున్నదని సామాన్యుల వద్ద లక్షల రూపాయల్లో వసూలు చేసుకొని చిట్టి పాటలలో లబ్ది పొందిన కస్టమర్లకు డబ్బులు చెల్లించకుండా వేధించి వేధించి చివరకు పోలీస్ స్టేషన్లకు వెళ్లేలా చిత్రహింసలకు గురి చేస్తున్నారన్నారు.రియల్ ఎస్టేట్ వ్యాపారం మందకోడిగా సాగుతుండడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులంతా ఫైనాన్స్ గిరి గిరి దందాపై చెలరేగిపోతున్నారన్నారు.రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ఏర్పాటు చేసుకున్న ఆఫీసులను ఫైనాన్స్ ఆఫీసులుగా మలుచుకొని వ్యాపారాలు చేస్తున్నారన్నారు.సామాన్య చిరు వ్యాపారస్తులను టార్గెట్ చేసుకుంటూ యదేచ్ఛగా వడ్డీ వ్యాపారాలను నడుపుతున్నారన్నారు. అనుమతులు లేకుండా రోడ్లపై గల్లీలలో ఫైనాన్స్ ఆఫీసులలో ఫైనాన్స్ నడుపుతున్న వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోబడాలన్నారు.అధిక సంపాదన కోసం అక్రమ వడ్డీ మార్గాలను సక్రమంగా కొనసాగిస్తున్న వ్యక్తులపై చర్యలు చేపట్టాలన్నారు.ప్రైవేట్ చిట్టీలు నడుపుతున్న వ్యక్తుల జాబితాల ఆధారాలపై కఠినంగా వ్యవహరించాలన్నారు.చివరకు ఉద్యోగస్తులు కూడా ఇలాంటి అక్రమ మార్గాన్ని నడుపుతుండడం వాటిని ప్రభుత్వం పసిగట్టకపోవడం ప్రభుత్వ వ్యవస్థల అధికారులు సమర్థిస్తుండడం, సహకరిస్తుండడం ముమ్మాటికి నేరంలా భావించాల్సి ఉందన్నారు.ప్రభుత్వ అధికారుల కండ్లుగప్పి వ్యాపారం చేస్తున్నారా.....ప్రభుత్వ అధికారులకు తెలిసే వ్యాపారం చేస్తున్నారా....ప్రభుత్వ ఉన్నత అధికారుల వద్ద ఫైనాన్స్ వ్యాపారస్తులు ఆధారాలు ఉన్నప్పటికిని వాటిని రహస్యంగా ఉంచుతూ చర్యలు తీసుకోకపోవడం వెనకాల ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు.ట్రస్టుల పేర్ల మీద ప్రైవేట్ వ్యాపారాలు చేస్తుండడం వాటి ద్వారా నిరూపయోగమైన కార్యక్రమాలు చేస్తూ రాజకీయ నాయకులతో సన్నిహిత పరిచయాలు ఉన్నాయని సమాజానికి తెలియజేస్తూ అంతర్గతంగా పరోక్ష వ్యాపారాలను నడుపుకుంటున్నారన్నారు. రోజువారి గిరి గిరి రొంపు సామ్రాజ్యాన్ని స్థాపిస్తుందన్నారు.గల్లి గల్లిలో ఇల్లీగల్ ఫైనాన్స్ ఆఫీసులో నడుస్తున్నాయన్నారు.ప్రతి ఆఫీసుకు పదుల సంఖ్యలో అధిక వడ్డీ వ్యాపారాలు కొనసాగించే ముఠాలుఉంటున్నారు. బలవంతపు ఒత్తిల్లతో పైసా వసూళ్లకు పాల్పడుతూ ప్రాణాలు తీస్తున్నారన్నారు.ఫైనాన్స్ దంతాలపై ప్రభుత్వం స్పందించేది ఎప్పుడు అంటూ ప్రజలు అడుగుతున్నారన్నారు.ఫైనాన్స్ వ్యాపారాలు ప్రాణాలు తీస్తున్న పట్టింపు ఉండదంటూఫైనాన్స్ గిరి గిరి వడ్డీ వ్యాపారాల బాధిత సంఘాలు ప్రభుత్వానికి గుర్తుకు చేస్తున్నాయన్నారు.చిట్టి వ్యాపారస్తులను పసిగట్టి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి సూచించారు.సామాన్యుల ప్రాణాలకు ఫైనాన్స్,గిరిగిరి, చిట్టిల,రూపంలో ప్రమాదాలు జరుగుతున్న నామమాత్రంగానైనా చర్యలు తీసుకోకపోవడం అధికారుల అసమర్థతకు నిదర్శనంగా మారిపోతుందన్నారు.ఎక్కువ శాతం ఫైనాన్స్ చిట్టి వ్యాపారస్తులు డబ్బులు చెల్లించలేని వ్యక్తులపై పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తూ చిత్రహింసలకు గురి చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు.పోలీసు ఉన్నతాధికారులు నిఘా వేసి కఠినంగా వ్యవహరిస్తే తప్ప సామాన్య బాధితులకు రక్షణ దొరకదన్నారు.

# డాలర్ దెబ్బకు రూపాయి విలవిల

**రూపాయిని నిలబెట్టే మార్గమేదీ ?**

**ముంబయి,జూలై8(జై భీమ్ న్యూస్):**

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ రోజురోజుకు పతనం అవుతోంది. అమెరికా బెదరింపులతో ఇప్పుడు అన్ని రంగాల్లో దెబ్బతినేలా ఉంది. ట్రంప్ సుంకాల వల్ల రానున్న రోజుల్లో డాలర్ మారకం మరింత పెరిగే ప్రమాదం లేకపోలేదు. ఇది మరింతగా అగాథంలోకి పడిపోతోంది. దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా డాలర్ విలువ రూ.85.67కు చేరువయ్యింది. రికార్డు స్థాయికి చేరిన మన విదేశీ మారక నిల్వలు ఇప్పుడు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. రూపాయి అదుపునకు ఆర్బీఐ యధేచ్ఛగా డాలర్లను వెదజల్లడం, విదేశీ ఇన్వెస్టర్లు డాలర్లను తరలించుకుపోవడంతో ఇప్పుడు మన వద్ద ఫారెక్స్ నిల్వలు కరిగిపోతున్నాయన్న ఆందోళన కూడా ఉంది. విదేశీ దిగుమతులు కూడా డాలర్‌ను బలోపేతం చేస్తున్నాయి. ఇలా ఒకదాని వల్ల మరొకటి పెరిగిపోవడం, తద్వారా రూపాయి మరింత క్షీణించడం, ధరలు ఆకాశాన్నంటడం చకచకా జరిగిపోతాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆల్‌టైం రికార్డ్ గా చూడాలి. డాలర్ మారకంలో రూపాయి విలువ రికార్డు కనిష్టస్థాయికి పడిపోయి రూ.85.67 వద్ద డాలర్ మారకం కొనసాగుతున్నది. కరెన్సీ పతనంతో పెట్రోల్, డీజిల్, వంటనూనెలు, పప్పులు తదితరాల ధరలన్నీ ఆకాశాన్ని తాకాయి. రూపాయి పతనాన్ని నిలువరించేందుకు రిజర్వ్ బ్యాంక్ ప్రయత్నాలు చేసినా ఉపయోగం లేకుండాపోయింది. 2014కు ముందు బిజెపి అధికారంలోకి రాకముందు.. డాలర్‌తో రూపాయి విలువ 68కి పడిపోతే నరేంద్ర మోడీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రూపాయి ఐసియులో పడిపోయిందని.. తాము అధికారంలోకి వస్తే దేశీయ కరెన్సీని ప్రపంచ మార్కెట్‌లో నిలదొక్కుకునేలా చేస్తామని అనేక గొప్పలు చెప్పారు. ప్రస్తుతం అంతకంటే దారుణమైన స్థితిలోకి రూపాయి పడిపోతున్నప్పటికీ.. కట్టడి చర్యలు కానరావడం లేదని నిపుణులు విమర్శిస్తున్నారు. దేశీయ గణంకాలు బలహీనంగా చోటు చేసుకో వడానికి తోడు అంతర్జాతీయం గా డాలర్ విలువ పెరగడం రూపాయిని ఒత్తిడికి గురి చేసిందని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. ప్రస్తుత ఏడాది జూన్‌లో భారత ఎగుమతుల కంటే దిగుమతులు అధికంగా చోటు చేసుకోవడం.. రికార్డ్ స్థాయిలో వాణిజ్య లోటు పడటంతో రూపాయిపై మరింత ఒత్తిడి చోటు చేసుకుంది. డాలర్‌తో రూపాయి విలువ ఇంతటితోనే ఆగుద్దని అనుకోవడానికి లేదని ఆర్థికనిపుణులు పేర్కొంటున్నారు. భారత్‌లోనూ మందగమన భయాలు, అధిక చమురు ధరలు, అంతర్జాతీయ ప్రతికూల అంశాలు, ఎఫ్ఐఐలు వరుసగా తరలిపోవడం, ఆర్‌బిఐ వద్ద మారకం నిల్వలు తగ్గిపోవడం తదితర అంశాలు రూపాయిని కుదేలు చేస్తున్నాయి. రూపాయి పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశంలో దిగుమతి ఆధారిత అనేక ఉత్పత్తుల ధరలు భారీగా పెరగనున్నాయి. చమురు ధరలు ఎగిసిపడనున్నాయి. అధిక ధరలతో ఇప్పటికే ప్రజలు తీవ్ర బెంబేలెత్తుతున్నారు. విదేశీ అప్పులు తీవ్ర భారం కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మరింత పన్నుల భారాన్ని మోపనుంది. ద్రవ్యోల్బణం ఎగిసిపడనుంది. వృద్ధి రేటుపై ప్రతికూల ప్రభావం పడనుంది. ఈ చర్యలను కట్టి చేసేందుకు ఆర్థిక ప్రణాళికలు అవసరం. విదేశాల నుంచి దిగుమతలుపై కఠిన ఆంక్షలు విధించాల్సిందే. అలాగే మన పంట విధానాలను సమీక్షించి ఎగుమతులను ప్రోత్సహించాలి.

# సంపాదకీయం

## ఎన్‌డిఎ పక్షాల డమ్మీ పాత్ర!

పేరుకే ఎన్‌డిఎ పాలన అయినా..కేవలం మోడీ పాలనే సాగుతోంది. వరుసగా మూడో దఫా మోడీ ప్రధాని కావడానికి ఎన్‌డిఎ పక్షాల మద్దతు అవసరం అయినా...పాలనా పగ్గాలు మోడీ చేతుల్లోనే ఉన్నాయి. మోడీ కనుసన్నల్లోనే పాలన సాగుతోంది. ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలతో ఏ విసయంలోనూ చర్చలు సాగడం లేదు. గతంలో వాజ్‌పేయ్ హయాంలో తరచూ ప్రధాన అంశాలపై చర్చించేవారు. కానీ ఇప్పుడు పదేళ్లలో ఎలా ఉండే ఇప్పుడూ అలానే ఉంది. ఎన్‌డిఎ పక్షాలు కూడా ఇదేమిటని అడిగే ధైర్యం చేయడం లేదు. ప్రధాన సమస్యలపైన చర్చకు పట్టపబట్టడం లేదు. చంద్రబాబు లౌక్యంగా ఎపి వరకే పరిమితం అయ్యారు. నితీశ్ కుమార్ బీహార్‌కు పరిమితం అయ్యారు. ఎపిలో మిర్చి, మామిడి, ధాన్యం ధరల సమస్యలు వస్తున్నా జాతీయ విధానం గురించి చర్చించే ఆలోచన చేయడం లేదు. కొత్తగా ఏర్పడ్డ ఎన్‌డి కూటమినేతలు ఈ విషయంలో ఆలోచన చేయాలి. మోడీ నిర్ణయాలకు తలూపకుండా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని, అందుకు పరిష్కార మార్గాలను కనుగొనాలి. ఇలా విద్య,వైద్యం, మౌళిక వసతులు, రోడ్లు తదితర అంశాల పై జాతీయస్థాయిలో చర్చించి ప్రజలకు అనువైన నిర్ణయాలు తీసుకోవాలి. కానీ ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలు కేవలం డమ్మీ పాత్ర పోషిస్తున్నాయి. విద్యారంగంలో మార్పులు రావాల్సి ఉంది. ఇప్పుడున్న విద్యావిధానం ఉద్యోగాలను, ఉపాధిని చూపడం లేదు. విదేశాలకు వెళ్లి చదువుకుందామనుకుంటే ఖరీదైనదిగా అమరింది. దేశంలో విద్య ఖరీదైనదిగా మారింది. విదేశీ విద్య కూడా ఖరీదీయినదిగా మారింది. ఈ క్రమంలో విద్యారంగ సంస్కరణలు రావాలి. విదేశాలకు వెళ్లి చదువుకునే వారికి ఇతోధికంగా రుణాలు ఇవ్వాలి. పెరిగిన డాలర్ విలువ, రూపాయి పతనంతో వదేశీ మారకం కోసం విద్యార్థులు, టూరిస్టులు అధికంగా రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. బేటీపడావో బేటీ బచావో అంటున్న ప్రధాని మోడీ కనీసం ఆడపిల్లల చదువుల ఖర్చుల గురించి ఆలోచించడం లేదు. ఆడపిల్లలను చదివించడం కూడా భారంగా మారుతోంది. దేశీయంగా కూడా చదువులు భారంగా మారాయి. విదేశాలకు వెళుతున్న ఆడపిల్లలకు కనీసం వడ్డీ మాఫీ పథకం వర్తింప చేయాలన్న డిమాండ్ పట్టించు కోవడం లేదు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో వడ్డీలేని రుణాలను లేదా నామమాత్రం వడ్డీతో దేశీయంగా, విదేశాల్లో ..ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించే లా పథకాలు రూపొందాల్సి ఉంది. కార్పొరేట్ కంపెనీలకు వేలకోట్లు పందేరం చేస్తున్న ప్రభుత్వం విద్యారంగంలో మాత్రం వెసలుబాటు చూపడం లేదు. ఇక్కడ ఉన్నత చదువులకు, విదేశాల్లో ఉన్నత చదువులకు ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. దీనిపై కేంద్రం ఎక్కడా చర్చించడం లేదు. బ్యాంకులు ఉదారంగా, తక్కువ వడ్డీ రుణాలు అందించడం లేదు. విదేశీ విద్యకోసం రుణాలకు వెళ్లే వారికి నేరుగా రుణాలు లభ్యం కావడం లేదు. సవాలక్ష కొర్రీలు పెట్టి బ్యాంకులు తిరస్కరిస్తున్నాయి. మరోవైపు భారత ఆర్థికవ్యవస్థ కుదేలు కావడంతో పాటు,ద్రవ్యోల్బణం పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. బంగారం ధరలు అందకుండా పోగుతున్నాయి. బంగారం అడ్డూఅదుపు లేకుండా పెరిగి పోతున్నా కారణాలు పట్టించుకుని చర్చించడం లేదు. వైద్య సేవల ధరలు భరించలేనంత విపరీతంగా పెరిగాయి. కార్పోరేట్ ఆస్పత్రుల దోపిడీతో సామాన్యులు కుదేలవుతున్నారు. వారిని ఎవ్వరూ పట్టించు కోవడం లేదు. మందుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నా పట్టించుకోవడం లేదు. అలాగే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు కూడా ఎప్పటికప్పుడు పెంచడంతో సామాన్యుల బతుకు భారంగా మారుతోంది. దీంతో సామాన్యులకు ఊరడింపు దక్కడం లేదు. పన్నుల భారం మోయలేక ప్రజల నడ్డి విరుగుతున్నది. కేంద్రం లోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆర్థికరంగాన్ని నిలబెట్టేలా లేవు. ఎడాపెడా పన్నులు విధించడంలో ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు ఊపిరాడని స్థితికి చేరింది. ఇదంతా ఒక ఎత్తయితే విదేశీ విద్య చదువుకోవాలనే విద్యార్థులకు డాలర్ మారకం తీరని భారంగా మారింది. ఉన్నత చదువులకు వెళ్లాల నుకునే వారికి డాలర్ మారకం 86 రూపాయలకు పైనే కావడంతో తట్టుకోలేక పోతున్నారు. ఫీజులను డాలర్లలో చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఫీజలు భారం తడిసి మోపెడు అవుతోంది. ఏటా వేలాది మంది మనదేశం నుంచి అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలకు వెళుతుంటారు. వీరికి డాలర్ ఒక్కటే శరణ్యం. డాలర్ రేటు పెరగడం వల్ల ప్రతి ఒక్క విద్యార్థిపై అదనపు భారం పడుతోంది. చదువుకుని తమకాళ్లమీద తాము నిలబడాలన్న లక్షలాది మంది విద్యార్థులకు ప్రభుత్వాల విధానాలు గుదిబండగా మారాయి. ఉన్నత చదువులు భారంగా మారుతున్నాయి. విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి సవాల్‌గా మారింది. డబ్బున్నవాళ్లే చదువుకునేలా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి. పేదలు, మధ్య తరగతి వాళ్లు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా విదేశాలకు వెళ్లి చదువుకునే పరిస్థితితులు కానరావడం లేదు. ఇవన్నీ కూడా ఎన్‌డిఎ పక్షాలు చర్చించాలి. మోడీతో చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవాలి. ఇక్కడ ఇంజనీరింగ్, మెడిసిన్ పూర్తి చేసి లేదా ఇతర డిగ్రీలతో విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి ప్రధానంగా రెండు సమస్యలు ఎదురవుతున్నాయి. ఒకటి రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. బ్యాంకులు సజావుగా స్పందించడం లేదు. నానా కొర్రీలు పెట్టడంతో యాతన పడాల్సి వస్తోంది. డబ్బున్న వారికి రుణాలు అందుతున్నాయి. కానీ పేదలు, మధ్య తరగతి వారికి రుణాలు ఇవ్వడం లేదు. ఇకపోతే రుణం పొందినా.. దాని వడ్డీ తడిసి మోపెడు అవుతోంది. విదేశాలకు వెళ్లి, చదువు పూర్తి చేసుకుని, ఉద్యోగం సంపాదించి వచ్చే సరికి రుణభారం మోయలేనంతగా పెరుగుతోంది. దీంతో సంపాదన అంతా చదువుకోసం తీసుకున్న రుణాన్ని వడ్డీతో సహా చెల్లించడానికే సరిపోతుంది. దీనికి తోడు విదేశీయానం కూడా భారంగా మారింది. ఇంధన ధరల వల్ల విమానరంగం టిక్కెట్లను అమాంతంగా పెంచేసింది. దీంతో అమెరికా తదితర దేశాలకు వెళ్లాలనుకున్న వారికి టిక్కెట్లు భారంగా మారాయి. విదేశీ విద్య కావచ్చు, దేశీయంగా చదువుకునే విద్య కావచ్చు..సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు స్వశక్తిమీద బతికేలా చేయాలి. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రుణాలను ఉదరాంగా ఇచ్చేలా చూడాలి. అప్పుడే మన యువత తమకాళ్లమీద తాము నిలబడగలుగుతారు.దేశీయంగా ఉన్నత చదువులు చదివే వారికి, విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళ్లేవారి కోసం ప్రత్యేక నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంకులు నామమాత్రపు గ్యారెంటీతో,నామమాత్రపు వడ్డీతో రుణాలు ఇచ్చేలా విధానాలు సరళీకరించాలి. అందుకు కేద్రం వడ్డీ భరించే పథకాన్ని ప్రవేశ పెడితే మరీ మంచిది. ఈ అంశాలను చర్చించే ధైర్యం ఎన్‌డిఎ పక్షాలు చేయకపోవడం దారుణం కాక మరోటి కాదు.

## స్థితప్రజ్ఞతతోనే మానసిక ప్రశాంతత !

తిరుమల : కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ స్థితప్రజ్ఞత అలవాటు చేసుకుంటే మానసిక ప్రశాంతత చేకూరుతుంది. జీవితమంటేనే నిత్య సంఘర్షణ. కష్టాలు, సుఖాలు, దఃఖాలు ఉండనే ఉంటాయి. అవి నిరంతరం మనలను వెన్నంటి ఉంటాయి. ఎవరి జీవితం కూడా పూలపాన్పులా ఉండదు. డబ్బు ఉన్నవారుకూడా మరింత డబ్బు సంపాదించేక్రమంలో సుఖాన్ని పొందడం లేదు. పదవులు ఉన్నవారు ఉన్నత పదవుల కోసమో, పదవులను రక్షించుకోవడం కోసమో ప్రశాతం జీవనం సాగించడం లేదు. జీవితం ఉలా ఉన్నా...స్థిమితంగా ఉండడం అన్నది అలవాటు వల్ల వచ్చే విద్య. దీనికి మనం సిద్దంగా ఉంటే చాలు. మనస్సును అదుపులో పెట్టుకోగలిగితే ఏదైనా సాధించవచ్చు. సంతోషంగా ఉండేవాడిలో కక్షలు, కార్పణ్యాలు కనిపించవు. ఇతర ఏ పట్టింపులూ ఉండవు. డబ్బుతో అధికారంతో ప్రమేయం ఉండదు. నిజానికి వారికి శత్రువులే ఉండరు. కొందరు ఎన్ని కష్టాలనైనా అవలీలగా భరిస్తారు. అనారోగ్యం సంసార బాధ్యతలు ఒంటరితనం లాంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూనే ఉల్లాసంగా కనిపిస్తారు. మంచి అలవాట్లు జీవనశైలి సైతం సంతోషాన్నిస్తాయి. భూటాన్ రాజ్యం ధనిక దేశం కాదు. కానీ, అక్కడి ప్రజలు ఎప్పుడూ ఆనందంగా ఉంటారట. చాలావరకు వారంతా వజ్రయాన బౌద్ధులు. తొలి శతాబ్దంలో భారతదేశం నుంచి భూటాన్ వెళ్ళిన బౌద్ధ సన్యాసి పద్మసంభవుడు వారికి గురువు.

# బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### మండల కన్వీనర్ తంపుల మోహన్

**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మండల కన్వీనర్ తంపుల మోహన్ పిలుపునిచ్చారు.మాజీ మంత్రి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం మండలం లోని ఒంటిమామిడిపల్లి గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మామిళ్ళ సంపత్ అధ్యక్షతన ద్వారా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాక సమావేశం నిర్వహించారు. అయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. అధినేత కేసీఆర్ ప్రాణాలకు తెగించి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చారని, పదేండ్లలో ప్రగతి పథంలో నడిపించి దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపారని గుర్తుచేశారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందని, ప్రజలంతా కేసీఆర్ పాలననే గుర్తుచేసుకుంటున్నారని తెలిపారు.రాబోయే



ఎంపీటీసీ,జడ్పిటిసి, సర్పంచ్ వార్డు సభ్యులు ఎన్నికలలో కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి గెలుపే లక్ష్యంగా పనిచేసి మండల పరిషత్ ను కైవసం చేసుకోవాలని కార్యకర్తలను దిశనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ పార్టీ ఇన్చార్జి కట్కూరి రాజు,మండల నాయకులు మాజీ ఎంపీటీసీ కడ్దూరి రాజు, మాజీ సర్పంచ్ సురేష్, మాజీ ఎంపిటిసి రాఘువులు,నందనం సొసైటీ డైరెక్టర్ కుమారస్వామి, రఘు వంశీ గౌడ్, సునీల్, మాజీ సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ, అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శారీరక, మానసిక స్థితి, శాస్త్రీయ దృక్పథం ఆర్థిక సమస్యలపై అవగాహన







### విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్యంలో మెలకువలు నేర్పించండి

### వరంగల్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావు

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాల అనుసార ప్రకారము జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు వరంగల్ మంగళవారం జిల్లా పరిషత్ మోడల్ హై స్కూల్, నర్సంపేట నందు స్ఫూర్తి కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసి స్ఫూర్తి కార్యక్రమంలో మాట్లాడారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు భారతదేశానికి భావి పౌరులు కాబట్టి వారికి తెలువవలసిన కొన్ని మెళుకువలు అందులో ప్రధానంగా శారీరక, మానసిక స్థితి, శాస్త్రీయ దృక్పథం ఆర్థిక సమస్యలపై అవగాహన అలవర్చుకున్నట్లయితే మంచి పౌరులుగా తయారవుతారని తెలిపినారు. విద్యార్థులు స్వీయ అవగాహన, నైపుణ్యాలు, తోటి వారిపై సానుభూతి, సమస్యల పరిష్కార దిశగా నిర్ణయాలు తీసుకునే విధంగా ప్రవర్తించాలని తెలిపినారు. భావవ్యక్తీకరణ సరళంగా, సృజనాత్మకమైన ఆలోచనలు, తర్కబద్ధమైన ఆలోచనలు ఉండాలని తెలిపారు. డాక్టర్ భరత్ సైక్రియాటిస్ట్ గారు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు సమస్యలను సాధారణంగా పరిష్కరించుకోవాలికానీ, మానసిక ఒత్తిడికి గురికాకుండా, వారు ఎలాంటి ఉద్వేగం చెందకుండా, సూసైడ్ అటెంప్ట్ చేయకుండా, ప్రతి సమస్యను తెలుసుకొని పరిష్కారం మార్గాన్ని తేలుసుకోవాలని కోరినారు. విద్యార్థినీ విద్యార్థులు వారి పరీక్షల పైన ,వ్యక్తిగత సమస్యల పైన, సంక్షిప్తమైన ఆలోచనతో, సమయస్ఫూర్తితో, విశ్లేషించకుండా సంఘర్షణకు లోనవుతున్నారు. అట్టి విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల , ఉపాధ్యాయుల, తోటి స్నేహితుల సలహాలు తీసుకొని సంఘములో గౌరవంగా జీవించడానికి ప్రయత్నం చేయాలి. వైద్య ఆరోగ్యశాఖ నిరంతరం టెలిమానస్ అనే ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు మానసికంగా కౌన్సిలింగ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నది. ఎవరైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వారు 14416 నెంబర్ను సంప్రదించి తగిన సలహాలు తీసుకోవాలని కోరినారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖానాపూర్ ను సందర్శించి మహిళ ఆరోగ్య క్లినిక్ ను పరిశీలించినారు. మహిళ ఆరోగ్య క్లినిక్ లో అందించే సేవల గురించి రికార్డులను తనిఖీ చేసినారు. నర్సంపేట ఆయుష్మాన్ ఆరోగ్య మందిరమును పరిశీలించి ఎన్.క్యూ.ఏ.ఎస్ కొరకు తయారు చేస్తున్న యాక్షన్ ప్లానుకు తగు సూచనలు చేసినారు. ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరం ఇటుకలపల్లి లో పరిశీలించి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో అందించే సేవలు గురించి వివరించి తగు సూచనలు చేసినారు. ఎవరైనా ఉద్యోగ ధర్మమును సక్రమంగా నిర్వహించకుంటే వారి పైన సీసీఏ రూల్స్ ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, సైకియాట్రిస్ట్ డాక్టర్ బి భరత్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి బానోజీపేట డాక్టర్ అరుణ్ చంద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖానాపూర్ డాక్టర్ జ్యోతి, ఎం ఎల్ హెచ్పి డాక్టర్ శ్రవణ్ కుమార్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంత కుమారి ఉపాధ్యాయులు వజ్రం నందగోపాల్ సుజాత సుధాకర్ కుమారస్వామి రవి శ్యాంప్రసాద్, సిసి నాగరాజ్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# దోమ మండల జడ్పీటీసీ స్థానంనకు (ఎస్సీ) షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ ఇవ్వకుంటే భారీ ఎత్తున్న శాంతియుత నిరాహార దీక్ష చేస్తాం

**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

పరిగి నియోజకవర్గం, దోమ మండలం మాత్రం ఇప్పటివరకు షెడ్యూల్ కులాలకు చెందిన మాకు స్వతంత్రము రానట్లుగానే భావిస్తున్నామనీ దోమ మండల సర్పంచ్ ల సంఘం ఉపాధ్యక్షులు కోళ్ల సురేష్ అన్నారు. మండలంలో అతి తక్కువ జనాభా కలిగిన వారి పెద్దలు, అగ్రకుల నాయకులకులుగా గ్రామాలలో, పటేల్ గా, పోలీస్ పటేల్ గా, సావ్ కరులుగా, పట్వారులుగా, భూసాములుగా, ఇతర ముఖ్య వ్యక్తులుగా కొనసాగారు అని మండిపడ్డారు. మా మండలము పరిగి తాలూకా పరిధిలో ఉండేది. 1995 సం. రంలో దోమ గ్రామం మండలంగా మారింది. మండలం మొత్తం పై పెత్తందారుల చేతుల్లోకి వెళ్ళిపోయింది. అప్పట్లో వారి తాతలు పాలించారు. తరువాత వారు తండ్రులు, ప్రస్తుతం వీళ్ళు మండలంను ఏలుతున్నారని వాపోయారు. అప్పటి నుండి దోమ మండలం మొత్తం వెనుకబడిన ప్రాంతంగానే మిగిలిపోయింది. తక్కువ శాతం జనాభా కలిగిన వీళ్ళు, షెడ్యూల్ కులాల ప్రజలను ఆర్థికంగా, అన్ని రకాలుగా ఎదగకుండా చేసి, మమ్మల్ని బానిసలను చేసుకొని, ఆర్థికంగా ఎదిగి డబ్బులున్నాయనే గర్వంతో మమ్మల్ని పక్కన పెట్టి, శాసనసభ్యులకు వీరికి బంధుత్వాలు ఉండడంతో వారు ఎమ్మెల్యే లతో చనువుగా మేలుగుతున్నారు. గత 30 సం. రాలుగా బానిసలుగా వాడుకుంటున్నారనీ అన్నారు. రాజ్యాంగ ప్రకారం మా రిజర్వేషన్ మాకు కావాలి. లేదంటే కొట్లాడి సాధించుకుంటామని హెచ్చరిక చేస్తున్నామనీ మండిపడ్డారు. ఇదిలా ఉండగా 1995 సం. రంలో మండలం ఏర్పడగానే జడ్పీటీసీ స్థానమునకు, బీసీ



(మ) రిజర్వేషన్ చేయించి మంజులని కూర్చోపెట్టారు. 2001లో జనరల్ రిజర్వేషన్ కేటాయించి, జగమ్మోహనరెడ్డిని కూర్చోబెట్టారు. 2006లో బీసీ రిజర్వేషన్ కేటాయించి లక్ష్మయ్య ని కూర్చోపెట్టారు. 2014లో ఎస్టీ (మ) రిజర్వేషన్ కేటాయించి, సరోజ ని కూర్చోపెట్టారు. అధికారిక కార్యక్రమాలలో ప్రోటోకాల్ ప్రకారం స్టేజ్ పైకి పిలువడం ఇబ్బంది పడుతున్నారని భావించి, 2019లో జనరల్ స్థానం తనకు తానే ప్రకటించుకొని జడ్పీటీసీ గా కొనసాగి, మండలంలోని అన్ని గ్రామాలను బ్రిటిష్ వారు అప్పట్లో పరిపాలించినప్పుడు మనలను విభజించి ఎలా పాలించినరో, ఆ విదంగా పరిగి శాసనసభ్యులుగా విధులు నిర్వహించిన్నారనీ అన్నారు. దోమ మండలంకు శాసనసభ్యులు రావాలంటే జడ్పీటీసీ అనుమతితో వచ్చారు. దళితులైన మమ్మల్ని అగ్రకుల నాయకులు కేవలం ఓటర్లుగానే చూస్తున్నారు. మాకు కూడా మండల అధికారులు, మండల పరిస్థితులు జిల్లా అధికారులకు నివేదికలు పంపించి, దోమ మండలంలో షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సీ) వచ్చేవిదంగా చేసి, మాకు న్యాయం చేయగలరని కోరారు. రిజర్వేషన్ విషయంలో అధికారులు స్పందించకుండా అగ్రకుల నాయకులకు సహాయ సహకారములు అందించి, మాకు అన్యాయం చేస్తే మాత్రము చట్టం ప్రకారం మిమ్మల్ని ఎదుర్కొనేందుకు షెడ్యూల్డ్ కులాలకు చెందిన మేమందరం సిద్దగా ఉన్నామని, తెలియజేసారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం గోదాములను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం సందర్శించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను  జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. స్ట్రాంగ్ రూములకు వేసి ఉన్న సీల్ లను, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల  నిఘా, పర్యవేక్షణ, రికార్డుల నిర్వహణ గురించి ఎన్నికల విభాగం అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హసన్ పర్తి మండలంలో బిఆర్ఎస్ ఎంపిటిసిల విస్తృతస్థాయి సమావేశ నిర్వహణ



**హన్మకొండ జిల్లా (హసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

హసన్ పర్తి మండల బిఆర్ఎస్ ఎంపిటిసిల విస్తృతస్థాయి సమావేశం మల్లారెడ్డిపల్లిలో నిర్వహించారు. కొత్తపల్లి మల్లారెడ్డిపల్లి అధ్యక్షులు మాజీ ఎంపిటిసి సాంబయ్య, ఆల పరమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ఇరు గ్రామాల ముఖ్య నేతలతో పాటు ముఖ్య అతిధులుగా మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బండి రజిని కుమార్, ఇన్చార్జ్ చంద్రమోహన్, డాక్టర్ జట్టి రాజేందర్, మాజీ ఎంపిపి కుమార్ పాల్గొన్న కార్యక్రమంలో కొత్తపల్లి ఇన్చార్జి లాల్, మల్లారెడ్డి పల్లి ఇంచార్జ్ జయశంకర్ పాల్గొని కార్యకర్తల అభిప్రాయ సేకరణ ఎప్పుడు ఎలక్షన్స్ వచ్చిన కార్యకర్తలు సన్నద్ధంగా ఉండాలని పార్టీలో అంతర్గత విభేదాలు పెట్టుకోకుండా కలిసికట్టుగా పనిచేయాలని ఏవైనా లోటుపాట్లు ఉన్నట్టయితే మా దృష్టికి తేవాలని కార్యకర్తలకు మనోధైర్యాన్ని నింపుతూ మీ కష్టసుఖాల్లో మేము ఉంటామని కార్యకర్తలకి మనోధైర్యం నింపారు. కొత్తపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపిటిసి తండ్రి సాంబయ్య, మల్లారెడ్డిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ఆళ్ల పరమేష్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు మాజీ మల్లారెడ్డి పల్లి బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బాబు, గుండా రాయకొమురు మళ్ళీ పార్టీలోకి జాయిన్ అవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఇరు గ్రామాల ముఖ్య నాయకులు సీనియర్ జిల్లా నాయకులు కేత పాక సదానందం (చిన్ని), చింతలూరు కిషన్, వేముల కిరణ్, తోగరు భాస్కర్, గుండ శ్రీధర్, ఆళ్ళ మొగిలి, పున్నం రాజు, యూత్ నాయకులు సోషల్ మీడియా మల్లారెడ్డిపల్లి, కొత్తపల్లి, సోషల్ మీడియా అధ్యక్షులు భరద్వాజ పాల్గొనడం జరిగింది.

## యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారిచే 412వ రోజు అన్నదాన కార్యక్రమం

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



యువనేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు చెందిన ఉప్పలి కవిత పుట్టినరోజు సందర్భంగా ఉప్పలి రమేష్ - కవిత దంపతుల సహకారంతో ములుగు రోడ్డు, హనుమకొండలోని స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు 412వ రోజు ఆశీర్వాద భోజనం అన్నదాన (అన్న ప్రసాదం) కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పలి రమేష్ - కవిత, ఉప్పలి లహరి, ఉప్పలి బాలాదిత్య, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు





**ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు**

**హన్మకొండ జై భీమ్ న్యూస్:**

ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసిన వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానికిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ కమిషనరేట్ ట్రాఫిక్ అడిషనల్ వాహనదారులను హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులు మంగళవారం కేయుసి జంక్షన్ వద్ద అధిక శబ్ధం చేసే ద్విచక్రవాహన సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో ధ్వంసం చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా గత మూడు నెలల కాలంలో ట్రై సిటీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక తనీఖీల్లో నిబంధనలు విరుద్ధంగా అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన ద్విచక్రవాహనాలను గుర్తించి వాటి నుండి మార్పు చేసిన సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించాడంతో పాటు వాహన దారులకు కౌన్సిలింగ్ నిర్వహించి వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధించబడింది. ట్రాఫిక్ పోలీసులు తొలగించిన సైలెన్సర్లను మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో 311కు పైగా సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు ధ్వంసం చేసారు. ధ్వంసం చేసిన సైలెన్సర్లలో హనుమకొండకు చెందినవి 275 కాగా కాజీపేట 111 వరంగల్ 75 వున్నాయి. అనంతరం ట్రాఫిక్ ఎసిపి మాట్లాడుతూ సిపి అదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి తనీఖీలు చేపట్టడం. జరిగింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు తెలియజేయునది కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే. వినియోగించుకోవాలి, ఎవరైన వాహనదారుడు సైలెన్సర్ మార్పు చేసే వారిపై పోలీసులు తీసులు క్రిమినల్ చర్యలు తీసుకోబడటంతో పాటు  అట్టి వాహనదారులకు ఆర్టీఐ ద్వారా 03 నెలలు లైసెన్సు రద్దు చేయడం అట్టి వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుంది .. అలాగే తమ మెకానిక్లులు కూడా ఎట్టి పరిస్థితిలో ద్విచక్రవాహనాలకు సైలెన్సర్ల మార్పుకు ప్రోత్సహించవద్దని, ఇకపైన సైలెన్సర్ల మార్పుకు సహకరించిన మెకానిక్లపై క్రిమినల్ చర్యలు: తీసుకోబడుతాయని. అడిషనల్ డీసీపీ తెలియజేసారు. ఈ కార్యక్రమములోట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, సీతారెడ్డి, వెంకన్నతో పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గోన్నారు.

# ఎఫ్ఆర్ఎస్ విధానంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల హాజరు నమోదు చేయాలి





**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ బాసిత్ నగర్ పాఠశాల, ఎంఆర్సీ, భవిత కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల హాజరు నమోదును ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం-ఎఫ్ఆర్ఎస్ విధానంలో తప్పనిసరిగా చేయాలని  హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ లోని బాసిత్ నగర్ ఉన్నత పాఠశాల, వడ్డేపల్లిలోని మండల రిసోర్స్ సెంటర్ (ఎంఆర్సి), భవిత కేంద్రం(ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రం)ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. బాసిత్ నగర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల హాజరు, ఎఫ్ఆర్ఎస్ విధానంలో విద్యార్థుల ముఖ గుర్తింపు నమోదు, పాఠ్య, రాత పుస్తకాలు, యూనిఫాంల గురించిన వివరాలను ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండుతున్న వంటగదిని కలెక్టర్ పరిశీలించారు. మెనూ గురించి  కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వంట చేసేందుకు గ్యాస్ కనెక్షన్ తీసుకున్నారా అని నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తరగతులను కలెక్టర్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు తప్పనిసరిగా విద్యార్థుల నమోదు ఎఫ్ఆర్ఎస్ విధానంలో చేయాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించాలన్నారు. అనంతరం వడ్డేపల్లిలోని  మండల విద్యా వనరుల కేంద్రం (ఎంఆర్సి), ప్రత్యేక అవసరాల గల పిల్లల వనరుల కేంద్రం.. భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఎమ్మార్సీలో పనిచేస్తున్న సీఆర్పీల గురించిన వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల హాజరు, కావాలసిన వనరులు, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ వివరాలను ఎంఈవో నెహ్రూ, సీఆర్పీలను  కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మార్సీలో విధులు నిర్వహిస్తున్న  సీఆర్పీలు  ప్రభుత్వ పాఠశాలలల్లోని విద్యార్థుల హాజరు నమోదు, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, యూనిఫామ్స్ గురించిన వివరాలను విద్యాశాఖ ఆన్లైన్ నమోదు చేయాలన్నారు. స్కూల్ కాంప్లెక్స్ ల వారిగా ఆన్లైన్ నమోదు చేయాలన్నారు. భవిత కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ఆ కేంద్రంలోని విద్యార్థుల సంఖ్య, వారికి అందిస్తున్న భోజనం, ఆరోగ్యపరమైన విషయాలు, కేస్ డైరీ నమోదు గురించి కలెక్టర్ హనుమకొండ మండల విద్యాశాఖ అధికారి నెహ్రూ, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవిత కేంద్రంలోని చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. భవిత కేంద్రం చిన్నారుల వివరాల కేసు డైరీ   నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

రాంనగర్ లోని తమ నివాసంలో ముఖ్య మంత్రి సహాయం నిధి చెక్కులను లబ్ధిదారులకు 28లక్షల16వేయిల 600 రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు ముఖ్య మంత్రి సహాయనిధి అండగా ఉంటుందని పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని కొండా మురళి అన్నారు. పేద ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స తీసుకొని ఎంతో ఇబ్బందులు పడి బయటకు వచ్చినకా ఆ పేద ప్రజలకు ప్రభుత్వం నుండి సహాయం అందేలా వారికి అండగా ఉండేందుకు గాను హాస్పటల్ అయిన ఖర్చులో 70 శాతం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు ఇవ్వడం జరుగుతుంది అని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి అన్నారు.



# కలం కన్నీటి చుక్కలు రాలుస్తూ ఒరిగిపోయింది

**రాజన్న సిరిసిల్ల జిల్లా జై భీమ్ న్యూస్**

సమాజంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్యలో వారధిగా ఉంటూ కదిలించే కథనాలను రాసే కలం కన్నీటి చుక్కలను రాల్చుతూ ఒరిగిపోయింది. కుటుంబం దిక్కులేనిదయింది. యాజమాన్యాలు, ప్రభుత్వాలు చేతులెత్తేశాయి. జై కొట్టిన జనాలు నాలుగు సంతాప సందేశాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి చేతులు దులుపుకున్నాయి. జర్నలిస్టుల జీవితాలు గాలిలో దీపాలు. భరోసా.. భద్రతలేని ఉద్యోగాలు. భార్యల మీద ఈసమెత్తు బంగారం ఉండదు. అద్దె ఇల్లు.. చనిపోతే శవాన్ని ఎక్కడ ఉంచాలో తెలియని దుస్థితి. సిరిసిల్ల టీవీ9 రిపోర్టర్ ప్రసాద్ శనివారం ఉదయం గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన కుటుంబ పరిస్థితి చూస్తే గుండె తరుక్కుపోతుంది. ఇద్దరు అమ్మాయిలు చదువుకుంటున్నారు. ఒక బాబు ఉన్నాడు. వీరి భవిష్యత్ ఏంటో ఆలోచిస్తేనే బాధనిపిస్తుంది. సొంత ఇల్లులేదు. సొంత ఊళ్లో జాగలేదు. సిరిసిల్లలో అద్దె ఇంట్లో జీవనం సాగించిన ఆయన శవం బంధువుల ఇంటికి తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వాహించాల్సిన పరిస్థితి. కొడుకు మృతదేహం వద్ద తల్లి రోదిస్తూ 'కొడుకా ఒక్క రూపాయి సంపాదించుకోలేదు. పూల దండలు సంపాదించుకుంటున్నవారా? కొడుకా.. నీ పిల్లల బతుకు ఏం కావాలిరా.. మాకు అగ్గి పెడుతావనుకుంటే.. మేం నీకు అగ్గిపెట్టాల్సి వస్తుంది కొడుకా..' అంటూ ఏడుస్తుంటే గుండె తరుక్కుపోయింది.



జర్నలిస్టు మిత్రులు వృత్తిపరంగా ఒత్తిడికి గురవుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. దిక్కుతోచక తనువు చాలిస్తున్నారు. పాత్రికేయ మిత్రులు, నెలవారీ జీతంలేని జర్నలిస్టులు ఆలోచించాలి. ఇతర ఉద్యోగాలు లేదా వ్యాపారాల్లోకి మారిపోవాలి . భార్యాపిల్లల్ని కాపాడుకోవాలి. జర్నలిజం తిండి పెట్టదని తెలుసుకోండి. ఆ ఊబి నుంచి బయటికి వచ్చి స్వయం శక్తితో జీవించేందుకు ప్రయత్నించండి. కాసింత గౌరవమైన మిగులుతుంది. కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుంది.

# దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

సంఘటిత, అసంఘటిత కార్మికుల సమ్మెకు మద్దత్తుగా యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు ధర్నా సోమవారం టెక్నికల్ అసోసియేషన్ ఆఫీస్ లో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు, జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ అఖిల భారత్ విశ్వ విద్యాలయ ఉద్యోగుల సమాఖ్య ఇచ్చిన పిలుపు లో భాగంగా ఉద్యోగులు లంచ్ బ్రేక్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉద్యోగ సంఘాల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు ఆలోచించాలి. కేంద్ర ప్రభుత్వం 4 కార్మిక నల్ల చట్టాలను తీసుకొచ్చి... కార్మికుల హక్కులను కాలరాస్తున్న తీరుకు నిరసనగా దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు ఇచ్చిన సార్వత్రిక సమ్మె పిలుపునకు మద్దతుగా నిలిచి జయప్రదం చేయాలని, కార్మికుల హక్కుల సాధన కోసమే చేస్తున్న సార్వత్రిక సమ్మెకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణ కేంద్ర చట్టం 1996, అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం1979, కాంట్రాక్ట్ కార్మికుల చట్టం 1970 వంటి చట్టాలను అకట్పల్లిగా అమలు చేయాలని,




కార్మికులందరికీ కనీస వేతనం 26,000గా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కార్మికుల కనీస పెన్షన్ రూ. 9,000/- గా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు వైద్య%శీ%, కార్మిక కుటుంబాలకు వైద్య%శీ%, విద్య కోసం ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలను అమలు చేయాలని కోరారు. అన్ని రంగాల సంఘటిత అసంఘటిత కార్మికులకు గుర్తింపు కార్డులు ఇస్తూ, ఇన్సూరెన్స్ వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఇప్పటికే ఇస్తున్న ప్రోత్సాహకాలు, పరిహారాలను రెట్టింపు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులపై 10 గంటల నిబంధనను విధించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సిద్ధమవుతున్నాయని దీనిపై త్వరలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. పాలకులు కాలరాస్తున్న కార్మికుల హక్కుల ను కాపాడడం కోసం కార్మిక సంఘాలన్నీ ఏకం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నలుబోల రాము, మెట్టు రవి, వై. రవికుమార్, వి ప్రేమసాగర్, వి.నందయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశాయిపేట సికెఎం కాలేజీ ఉద్యోగాలలో దళితులను మైమరిచిన వైనం

**జై భీమ్, వరంగల్**



దేశాయిపేటలో గ్రామంలో గత 50 సంవత్సరాల ముందు సి కె ఎం కాలేజీ కింద దళితుల ఎస్సీల యొక్క ఇనాం భూమి 308/4,5, చందకాంతయ్య కళాశాలకు కేటాయించక దేశాయిపేట గ్రామ ఎస్సీల, ద్వారా అగ్రిమెంట్ ఒప్పందం చేసుకున్న విధానం, ఈ కాలేజీలో 50 శాతం దేశాయిపేటలో గ్రామంలో ఉన్న దళితులు ఇచ్చిన తర్వాతనే మిగతా 50 శాతం వేరే వాళ్లకు ఇస్తామని పెద్దల దగ్గర ఒప్పందమైంది, ఆ ఒప్పందాన్ని నిర్లక్ష్యం, చేస్తూ అప్పటి వాళ్లు ఎక్కువ చదువుకోలేక, ఫోర్త్ క్లాస్, ఉద్యోగాలు ఇచ్చారు, రాను రాను ఎస్సీలను మొత్తం, కాన రాకుండా చేశారు. ఇప్పుడు గవర్నమెంట్. కాలేజీ గా మార్చిన తర్వాత. గతంలో కాలేజీలో చేసిన వాళ్లకు ఎవ్వరికి ఉద్యోగాలు ఇవ్వకుండా వారి ఇష్టమున్న వాళ్లను ఉద్యోగాలు ఇస్తున్నారు, గతంలో లెక్చలర్లు 10 ,15, మంది ఉండగా ఇప్పుడు చదువుకునే లెక్చలర్లు చాలామంది ఉన్నారు, అప్లై చేసినప్పటికీ కూడా వాళ్లను కూడా నిర్లక్ష్యం చేశారు కాబట్టి కలెక్టర్. వై చాన్సర్ .దేశాయిపేట గ్రామ పెద్దలకు రాసి ఇచ్చిన ఒప్పందం ప్రకారం 50 శాతం ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాము. ఈ కాలేజీలో సూపర్డెంట్ అయిన ఆర్టిఐ అప్పిలేట్ దేశాయిపేట గ్రామ నివాసిగా ఉండి దళితులను అన్ని విషయాల్లో అజమైచేస్తూ మేనేజ్మెంట్ను భయపెడుతూ విచ్చలవిడిగా ఆయనకిష్టం వచ్చిన వాళ్లను ఉద్యోగాలు ఇస్తున్నారు. ప్రభుత్వం దీనిపై విచారణ జరిపి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

# భద్రాచలం ఇవోపై దాడి దుర్మార్గం

**హైదరాబాద్,జూలై8(జై భీమ్ న్యూస్):**

భద్రాచలం ఈవో రమాదేవిపై జరిగిన దాడి ఘటనపై మంత్రి కొండా సురేఖ తీవ్రంగా స్పందించారు. ఈవోలపై దాడి చేస్తే ఊరుకునేది లేదన్నారు. దేవాలయ భూములను కబ్జా చేస్తే పీడీ యాక్ట్ పెడతామని హెచ్చరించారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఏపీ సీఎం చంద్రబాబును కొండా సురేఖ కోరారు. ఏపీలోని పురుషోత్తపట్నంలో భద్రాచలం రామాలయానికి చెందిన భూముల్లో ఆక్రమణలను అడ్డుకునేందుకు మంగళవారం ఈవోతో పాటు సిబ్బంది వెళ్లారు. ఈవోపై గ్రామస్థులు దాడి చేశారు. దీంతో ఆమె స్పృహ కోల్పోయారు. ప్రస్తుతం ఈవో రమాదేవి భద్రాచలం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ దాడిని తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నారు. ఎపి ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రైతుల నుండి దరఖాస్తులు స్వీకరణ

## ఎంపీడీవో కమలాపూర్ గుండె బాబు

**హన్మకొండ జిల్లా (కమలాపూర్) జై భీమ్ న్యూస్**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సన్న, చిన్న కారు రైతులకు వ్యవసాయ అనుబంధమైన వ్యక్తిగత పనులు ప్రభుత్వ నిబంధనల మేరకు దరఖాస్తు చేసుకొనుటకు కోరారు. ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటల పెంపకం కింద మామిడి, నిమ్మ, బత్తాయి, జీడిమామిడి, జామ, సీతాఫలము, సపోటా, ఆయిల్ ఫామ్, అల్లనేరడి, ఆపిల్ బేర్, దానిమ్మ, మునగ, కొబ్బరి, డ్రాగన్ ఫ్రూట్ వంటి తోటల పెంపకంతో పాటు గట్లపై అల్లనేరడి, కొబ్బరి, సితాఫల్, జామ, కరోడా వంటి పండ్ల మొక్కలు పెంచుకొనుటకు దరఖాస్తు చేసుకోవచ్చును. దీనికిగాను విద్యుత్తు, నీటి సౌకర్యం ఉన్న సన్న, చిన్నకారు రైతులు గ్రామపంచాయతీ కార్యాలయంలో గాని మండల పరిషత్ కార్యాలయంలో గాని క్రింది తెలుపబడిన డాక్యుమెంట్లతో దరఖాస్తు చేసుకొనుటకు కోరనైనది. సన్నా చిన్నకారు ధ్రువీకరణ పత్రం, భూమి సంబంధిత డాక్యుమెంటు లేదా పట్టా పాస్ బుక్, ఉపాధికార్డు, గ్రామపంచాయతీ తీర్మానం, బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డ్ జతచేసి సమర్పించుటకు కోరనైనది, ఇందుకుగాను ఉపాధి హామీ కూలీలతో గుంతలు తీయించడం, ప్రభుత్వ నిబంధన ప్రకారము మొక్కల ఖర్చు చెల్లించడం, అంతర పంటల నిర్వహణ ఖర్చులు, ఎరువుల ఖర్చులు, ప్రతినెల నీటి నిర్వహణ ఖర్చులు కూడా చెల్లించడం జరుగుతుంది. కావున ఆసక్తి గల లబ్ధిదారులు గ్రామపంచాయతీ కార్యాలయంలో గాని, మండల పరిషత్ కార్యాలయంలో గాని సమర్పించుటకు ఎంపిడిఓ గుండె బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

# గరివిడి వెటర్నరీ కాలేజీకి శాశ్వత సభ్యత్వం

**న్యూఢిల్లీ,జూలై8(జై భీమ్ న్యూస్):**

విజయనగరం జిల్లా గరివిడిలోని వెటర్నరీ కాలేజ్‌పై కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆ కాలేజ్‌కి శాశ్వత సభ్యత్వం కొనసాగించేందుకు మోదీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ కాలేజ్‌లో చివరి సంవత్సరం చదివే విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ సదుపాయం కూడా కల్పించాలని ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. విద్యార్థులను మరో కాలేజ్‌కి తరలించి వెసులుబాటు- కల్పించేందుకు కేంద్రమంత్రి లలన్ సింగ్ అంగీకరించారు. గత జగన్ ప్రభుత్వ నిర్వాకంతో గరివిడి కాలేజ్‌కి అనుమతులని కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గరివిడిలోని వెటర్నరీ కాలేజ్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ కాలేజ్‌పై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఢిల్లీలో కేంద్ర పశుసంవర్ధక శాఖ మంత్రి లలన్ సింగ్‌తో ఇరువురు నేతలు ప్రత్యేకంగా భేటీ- అయ్యారు. గరివిడి కాలేజీకి ఉన్న ప్రాధాన్యతను కేంద్రమంత్రికి వివరించారు. 2018లో గరివిడి వెటర్నరీ కాలేజ్‌ని అప్పటి టీ-డీపీ ప్రభుత్వం ప్రారంభించింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం ఈ కాలేజ్ అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. గత ఐదేళ్లుగా ఈ కాలేజ్ ఎలాంటి పనులకి నోచుకోకపోవడంతో కేంద్ర అధికారులు తనిఖీలు నిర్వహించలేదు. 2023లో జరిగిన తనిఖీల్లో ఈ కాలేజ్‌లో నిబంధనలకు అనుగుణంగా పురోభివృద్ధి లేకపోవడంతో కేందప్రభుత్వం అనుమతులని రద్దు చేసింది. వచ్చే నాలుగైదు నెలల్లో ఈ కాలేజ్‌లో నిబంధనలకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకుంటామని కేంద్రమంత్రి లలన్ సింగ్‌కి రామ్మోహన్, అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఇరువురు నేతల హామీతో ఈ కాలేజ్‌కి అనుమతుల పునరుద్ధరణ చేస్తామని కేంద్ర మంత్రి లలన్ సింగ్ స్పష్టం చేశారు.

# బీసీ రాజకీయ జేఏసీలో భారీగా చేరికలు

## బీసీ రాజకీయ జేఏసీ రాష్ట్ర నాయకుడు వరిపల్లి అనిల్ కుమార్



**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణలో బీసీ హక్కుల సాధన కోసం తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో ఏర్పడిన బీసీ రాజకీయ జేఏసీలో రాష్ట్ర వ్యాప్తంగా బీసీ యువత భారీగా చేరికలు కొనసాగిస్తున్నారని బీసీ రాజకీయ జేఏసీ రాష్ట్ర నాయకులు వరిపల్లి అనిల్ కుమార్ తెలిపారు. ఇప్పటికే బీసీ రాజకీయ జేఏసీ చైర్మన్ హరి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లాలో నుంచి బీసీ యువ నాయకులు నెల్లుట్ల అజయ్ కుమార్, కిరణ్, ప్రవీణ్ తదితరులు బీసీ రాజకీయ జేఏసీ లోకి చేరి బలాన్ని చేకూరుస్తున్నారని తెలిపారు. బీసీ రాజకీయ జేఏసీ 2028 బీసీ సీఎం నినాదంతో ముందుకు సాగుతూ బీసీలకు రాజకీయాధికారాన్ని సాధించే దిశగా కృషి చేస్తుందన్నారు. అలాగే, ఇన్నాళ్లుగా అగ్రవర్ణాల ఆధిపత్యం వల్ల బీసీలు తమ హక్కులు, ఉద్యోగాలు, రాజకీయాల్లో హక్కులు కోల్పోతున్న పరిస్థితిని తీన్మార్ మల్లన్న నాయకత్వంలో మార్చే సమయం ఆసన్నమైంది. బీసీల రాజ్యం కచ్చితంగా సాధిస్తామని అనిల్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు.

# మరణించిన పోలీస్ కుటుంబాలకు భద్రత చెక్‌లను అందజేసిన సీపీ







**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తూ పలు కారణాలతో గత సంవత్సరం మరణించిన, ఎస్ఐ నర్సింహా రావు కుటుంబానికి 15లక్షల 92వేల, 134రూపాయలు, మరో హెడ్ కానిస్టేబుల్ శ్రీరామ్ రాజు కుటుంబానికి 15లక్షల 22వేల 983 రూపాయలు భద్రత విభాగం మంజూరు చేసిన చెక్కులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా చెక్కును మరణించిన పోలీస్ అధికారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మరణించి పోలీస్ సిబ్బంది కుటుంబ స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమం ఎఓ సంపత్ కుమార్ పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్..!!

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



ఫిర్యాది ధారునికి చెందిన ఒక కంపెనీకి జి.ఎస్.టి. రిజిస్ట్రేషన్ చేసి నెంబరును పొందడానికి గల ప్రక్రియను ప్రాసెస్ చేయడానికి ఫిర్యాదుధారుని నుండి రూ. 8,000/- లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు పట్టుబడిన హైదరాబాద్‌లోని మాధాపూర్ ప్రాంతపు ఉప రాష్ట్ర పన్నుల అధికారి - ఎం. సుధ.

## గ్రూపులో పోస్ట్ చూసి స్పందించిన నాలుగో డివిజన్ అధ్యక్షులు భాష బోయిన శ్రీధర్ యాదవ్



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

నాలుగో డివిజన్ రెడ్డి కాలనీలో గల్లీలో వర్షం పడినప్పుడల్లా గల్లీ మొత్తం వర్షపు నీటితో నిండి కాలనీలోని వ్యక్తులు రాకుండా ఇబ్బందిగా ఉన్న రోడ్డు సమస్య గురించి కాలనీలోని వ్యక్తి రమేష్ గ్రూపులో పోస్ట్ చేయడం జరిగింది. ఆ గ్రూపులో పోస్ట్ చూసి స్పందించి ఆ వ్యక్తికి కాల్ చేసి ఎమ్మెల్యేతో మాట్లాడతానని చెప్పి వ్యక్తిని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దగ్గరికి తీసుకెళ్లి రోడ్డు సమస్య గురించి ఎమ్మెల్యే గారికి వివరించి వినతి పత్రం ఇచ్చిన 4వ డివిజన్ అధ్యక్షులు భాష బోయిన శ్రీధర్ యాదవ్ ఎమ్మెల్యే స్పందించి తొందర్లోనే రోడ్డు సమస్య పరిష్కారం చేస్తానని చెప్పడం జరిగింది మరియు డివిజన్ అధ్యక్షులు మాట్లాడుతూ డివిజన్ లో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, తన వంతు పరిష్కారం చూపిస్తానని డివిజన్ ప్రజలకు ఎప్పటికీ అందుబాటులో ఉంటానని డివిజన్ అభివృద్ధి కొరకు ఎల్లవేళలా శ్రమిస్తున్నానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆక్రమణల తొలగింపు పేరుతో దళితులను బలవంతంగా తరలిస్తున్నారు





**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

మహదేవపుర నియోజకవర్గంలోని కడుగోడి వార్డు దిన్నూరులోని సర్వే నంబర్ 1లో ఆక్రమణల తొలగింపు పేరుతో దళితుల బలవంతంగా తరలిస్తున్నారు అనిఆరోపిస్తూ దిన్నూరు గ్రామస్తులు చేపట్టిన నిరసన సోమవారం కూడా కొనసాగింది. జూన్ 23న దిన్నూరులో అటవీ శాఖ చేపట్టిన తొలగింపు కార్యక్రమం వారం రోజులు పూర్తి చేసుకుంది, వివిధ రైతులు, దళితులు, కార్మిక సంఘాలు మరియు రాజకీయ పార్టీల నాయకులు నిరసనలో పాల్గొని అటవీ శాఖకు వ్యతిరేకంగా తమ మద్దతు ప్రకటించారు. దిన్నూరులో ఆక్రమణల తొలగింపు విషయంలో, దళితుల భూములను లాక్కుంటున్నారు. అప్పటి మైసూర్ మహారాజు మా పెద్దలకు భూములు కేటాయించారు. అప్పటి నుండి మేము వ్యవసాయ కార్యకలాపాలు చేస్తున్న భూమిని ప్రభుత్వం లాక్కునేందుకు ప్రయత్నిస్తోందని నిరసనకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పది రోజులుగా, అటవీ భూమి సాకుతో వారు మా భూములను లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారు. కోట్లాది రూపాయల విలువైన భూమిని పెట్టుబడిదారులకు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వక్రీకరించిన దృక్పథాన్ని కలిగి ఉంది. మా పెద్దలు కాపాడుతున్న భూమిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇచ్చే ప్రసక్తే లేదని వారు ప్రభుత్వంపై మండిపడ్డారు. నిరసన కార్యక్రమంలో కోలార్ మాజీ ఎంపీ మునిస్వామి, కర్ణాటక జనందోళన సంఘటన అధ్యక్షుడు మరియప్ప, కర్ణాటక సామరస్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు కన్నల్లి కృష్ణప్ప, దళిత హక్కుల కమిటీ అధ్యక్షుడు ఎన్. రాజన్న, సామాజిక కార్యకర్త ఎం.ఆర్. రఫిక్, దళిత నాయకులు జయమ్మ, మునిరాజు, డిఎస్ఎస్ రాజు, గంగన్న మరియు దిన్నూరు గ్రామస్తులు, వివిధ సంస్థలు నిరసనలో పాల్గొన్నాయి.

## కమలాపూర్ నూతన ఎస్సైగా అనంతగిరి మధు

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**



వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమలాపూర్ మండలం పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్సైగా అనంతగిరి మధు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఇన్స్పెక్టర్ హరికృష్ణ ను మర్యాద పూర్వకంగా కలిశారు.

# భారతదేశంలో ఉన్న ప్రతి కార్మికునికి కనీస వేతనం 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలి





**కుల వివేక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా కార్యదర్శి మందసంపత్ డిమాండ్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

బాలసముద్రం నక్కలగుట్ట, సుబేదారి బస్టాండ్ ఏరియాలోని, ప్రైవేట్ సెక్టార్స్ లో చెన్నై షాపింగ్ మాల్, మాంగల్య షాపింగ్ మాల్, బజాజ్, అనిల్, ఏసియన్ శ్రీదేవి మాల్, అశోక హోటల్, ప్యాంటుసు, శాంట్రో, భద్రకాళి షాపింగ్ మాల్ లో పనిచేస్తున్న కార్మికులకి, పనికి తగ్గ వేతనం మరియు పనిగంటలు తగ్గించి ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలి అని కోరుతూ షాపింగ్ మాల్స్ లో సమ్మె నోటీసులు ఇస్తున్న కార్మిక నాయకులు.. హనుమకొండ సౌత్ ఏరియా కన్వీనర్ ఆలకుంట యాకయ్య గారి ఆధ్వర్యంలో జరిగిన సమ్మె నోటీసుల కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ భారత దేశవ్యాప్తంగా ప్రతి రంగంలో డిజిటల్ ఇండియా పేరుతో ఎంప్లాయ్మెంట్ ఇస్తున్నామని చెప్పుతూ ప్రభుత్వ రంగ సంస్థలని ప్రవేట్ పరంఇప్పటికీ 20 సమ్మె లు జరిగినవి ఈ యొక్క సమ్మెళ ముఖ్య ఉద్దేశం ఏమిటి అని ప్రతి ఒక్క షాపింగ్ మాల్ లో ఉన్న కార్మికులకు తెలియజేస్తూ వారికి కావలసిన హక్కులని దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి 44 లేబర్ కోడులను నాలుగు కోడులుగా విభజించి ప్రతి కార్మికునికి కావలసిన, రావలసిన, అమలు చేయాల్సిన, చట్టాలని నాలుగు కోడలుగా చేయడం వలన ప్రతి కార్మికుని కుటుంబ జీవితానికి తన రోజువారి జీవనంలో ప్రతి ఒక్క అవసరం ఆర్థికంతో ముడిపడి ఉన్నది కానీ ఈ కోడుల వలన కార్మికుడు ఆర్థికంగా నిలదొక్కుకోవడం తన కుటుంబాన్ని అవసరాలని తీర్చుకునే అవకాశం లేకుండా పోతుంది అని ఆయన అన్నారు. అంతేకాకుండా ప్రపంచవ్యాప్తంగా ఏ రంగాలలో పనిచేసిన వివిధ పనుల రీత్యా కార్మికుడు యొక్క శ్రమ దోపిడీని రోజు రోజుకి ఎక్కువ అవుతున్నది. ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న వారిని కూడా ప్రైవేట్ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ అనే పేరుతో కార్మికులని కనీస వేతనం అమలు చేయకుండా అనేక రకాల ప్రభుత్వ ఆఫీసులలో పనిచేస్తున్న కార్మికులు కూడా శ్రమ దోపిడీకి గురవుతున్నారు. అలాగే ప్రతి కార్మికుడు నివసించాలంటే కూడు, గుడ్డ,నీడ, విద్య, వైద్యం రోజురోజుకీ కరవుతుంది. తప్ప అభివృద్ధి కావడంలో విఫలమవుతున్నారు. అలాగే పనిగంటలు తగ్గించాలని కార్మిక సంఘాలు కోరుతుంటే పని గంటలు పెంచాలని ప్రభుత్వాలు చట్టాలు చేస్తున్నాయి మరియు కులం పేరుతో, మతం పేరుతో, ప్రాంతం పేరుతో, ప్రజలను విచ్ఛిన్నం చేస్తూ హత్యాచారాలు, దాడు లు దౌర్జన్యాలు, చట్టం సరైన దారిలో నడవకపోవడం వలన శ్రామిక మహిళలపై అనేకం జరుగుతూనే ఉన్నాయి. ఏ రంగంలో పనిచేసిన వివేక్షత ఏదో రకమైన అణిచివేత రక్షణ లేని పరిస్థితులు స్థానిక, వలస, కార్మికులు ఎదుర్కొంటున్నారు. ఇవన్నీ సమస్యల సాధనకై మంగళవారం రోజున జరిగే సార్వత్రిక సమ్మె ని అన్ని కులాలు వర్గాలకు సంబంధించిన ప్రజలందరూ సమ్మెలో పాల్గొంటూ ఇలాంటి ప్రభుత్వ వ్యతిరేక విధానాలకి వ్యతి రేక ఉద్యమించాలని భవిష్యత్తులో ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతారని ఆయన కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ నాయకులు బొల్లారం సంపత్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మాక్షి, భద్రకాళీ అమ్మవార్లను దర్శించుకున్న వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి





**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

శాకాంబరి ఉత్సవాల సందర్భంగా హనుమద్గిరి పద్మాక్షి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ భద్రకాళి అమ్మవారి కుడా ఛైర్మన్ వెంకట్రామ్ రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులతో చర్చించారు. అనంతరం మహబూబాబాద్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర సేవా ట్రస్టు వరి ఆధ్వర్యంలో కూరగాయలతో వస్తున్న సుమారుగా పది వేల మంది మహిళా భక్తులకు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు, ఆలయ ఈఓ శేషు భారతి, ప్రధాన అర్చకులు శేషు తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన కోచింగ్ సెంటర్ వేరే చోట మార్చి ఎస్టీ హాస్టల్ పునః ప్రారంభించాలి

**పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేకి మెమోరాండం అందజేసిన విద్యార్థి సంఘాలు**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

బాలసముద్రంలో ఉన్న గిరిజన శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరిజన కోచింగ్ సెంటర్ వేరే చోట మార్చి, బాలసముద్రంలోని ఎస్టీ బాలుర హాస్టల్ పునః ప్రారంభించాలని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకి మెమోరాండం అందజేసినట్లు విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలోని ఎస్టీ హాస్టల్ లేకపోవడంతో గిరిజన విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని, గిరిజన కోచింగ్ సెంటర్ వేరే చోట మార్చాలని, స్టేషన్ ఘనపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాల నుండి గెజిటెడ్ హెచ్ఎం డిప్యూటేషన్ కోచింగ్ సెంటర్లో పని చేస్తున్నా ప్రిన్సిపాల్ ను తొలగించాలని ఎమ్మెల్యేకి వివరించామని అన్నారు. అదే విధంగా చింతగట్టు, భట్టుపల్లిలో గిరిజన భవనాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని వినియోగంలోకి తీసుకొచ్చి గిరిజన కోచింగ్ సెంటర్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఐటిడిఏ పీఓ, డీటీడీఓకు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఆశోక కాలనీలో ఉన్నా ఎస్టీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ భవనంలో నాలుగు రూంలు గిరిజన శాఖ కోచింగ్ సెంటర్ అభ్యర్థులు వాడుకోవడంతో విద్యార్థులకు గదులు సరిపడక ఇబ్బందులు పడుతుంటే కూతవేటు దూరంలోని ఉన్న ఐటిడిఏ అధికారులకు కనిపించడం లేదా అని అన్నారు. గత పన్నెండు సంవత్సరాల నుండి డిప్యూటేషన్ పై ఐటిడిఏ కార్యాలయంలో, కోచింగ్ సెంటర్లో విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా యాదాద్రి జోన్ లో పని చేయాల్సిన గెజిటెడ్ హెచ్ఎం భద్రాద్రి జోన్ లో కొద్దిగా పైరవీలు చేసుకోని డిప్యూటేషన్ ఆర్డర్ తీసుకోని పని చేస్తున్నారని గుర్తు చేశారు. హన్మకొండ నగరంలోని చదువుకోవడానికి వస్తున్న విద్యార్థులకు ఎస్టీ పోస్ట్ మెట్రిక్ కాలేజీ హాస్టల్లో అడ్మిషన్ ఇవ్వడం లేదని... ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి గిరిజన కోచింగ్ సెంటర్ వేరే చోట మార్చి, ఎస్టీ హాస్టల్ పునః ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అజ్మీరా వెంకట్, బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి , గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భానోత్ భాస్కర్ నాయక్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9వ తేదీన కార్మికవర్గం చేస్తున్న అఖిల భారత సార్వత్రిక సమ్మెను బలపరచండి

**ఇల్లందుల శోభన్ బాబు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వివిధ కేంద్ర కార్మికసంఘాలు ఇచ్చిన అఖిల భారత సార్వత్రిక సమ్మె పిలుపును (2025 జూలై 9)యుసిసి ఆర్ ఐ (యం-ఎల్) బలపరుస్తున్నది. కార్మికుల సార్వత్రిక సమ్మెను బలపరచవలసిందిగా అన్నివర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను అన్ని కార్మికవ్యతిరేక స్వభావం కలవి కనుక రద్దుచేయాలని ఈ యూనియన్లు కోరుతున్నాయి. కార్మకులు సంఘాలు పెట్టుకొనేవాళ్ళు నమిష్టిగా బేరమాడే హక్కు జాతీయస్థాయిలో కనీస వేతనాలు, పెన్షన్లు, ఉద్యోగాల కల్పన గురించిన డిమాండ్లు కూడా వాడు ప్రభుత్వంముందు వుంచారు. ప్రభుత్వరంగ సంస్థలను బదాపెట్టుబడిదారులకు అమ్మివేసే ప్రైవేర్గీకరణ విధానాలను ఆపాలని వారు కోరారు. అంతేకాడ గ్రామీణపేదలకు ఉపాధిహామీ పథకం (ఎంజైరేగా ) కింద పనికల్పించే రోజులను పెంచాలని, రైతాంగానికి కనీస మద్దతు ధరలను ( ఎం ఎస్ పి ) పెంచాలని కార్మికులకు ప్రజాస్వామిక హక్కులు ఉండాలని వారు కోరాడు. ఉపా ( యూపీఏ ) చట్టాన్ని అలాంటి ఇతర నిర్బంధచట్టాలను వ్యతిరేకించారు. ఈ డిమాండ్లు ప్రజాస్వామికమైనవి, న్యాయమైనవి కనుక మేము వాటిని బలపరుస్తున్నాము. మన దేశంలో ప్రజలు సాగించే పోరాటంలో అగ్రగామిపాత్రను నిర్వహించలడిన చారిత్రాత్మకమైన బాధ్యత కార్మికవర్గంపై ఉన్నది. ఈ దృష్టితో చూసినప్పుడు- మన దేశ ప్రజలు, మన దేశము ఎదుర్కొంటున్న ఈ క్రింది మౌలికసమస్యల పరిష్కారంకొరకు పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉన్నధి మోదీ ప్రభుత్వం అమెరికా అనుకూల సామ్రాజ్యవాద అనుకూల విదేశాంగ విధానాన్ని అనుసరిస్తున్నది సామ్రాజ్యవాద ప్రభావలనుండి, ప్రత్యేకించి అమెరికా అగ్రరాజ్య ప్రభావంనుండి బయటపడి, స్వతంత్రమైన విదేశాంగ విధానాన్ని అనుసరించాలని కార్మికవర్గం డిమాండు చేయాలి. ఇటువంటి విధానం మాత్రమే మనదేశం యొక్క నిజమైన జాతీయ ప్రయోజనాలను పరిరక్షించగలదు. మోదీ ప్రభుత్వం ఇరుగు పొరుగు దేశాలపట్ల జాతీయ దురహంకారంతో ఆధిపత్య వాదంతో కూడిన విదేశాంగ విధానాన్ని అనుసరిస్తున్నది. ఇటీవల పాకిస్తానుకు వ్యతిరేకంగా సాగించిన దురహంకార పూరిత మిలటరీ రులు మౌలికంగా ఈ విధానం ఫలితమే పహల్గాంలో అమాయక ప్రజలపై జరిగిన టెర్రరిస్టు చర్యలను ఒక సాకుగాచూపెట్టి ఈ ఎజెండాను అమలుజరిపారు. ఫలితంగా మన దేశంపైనా పొరుగు దేశాలపైనా ఏ క్షణమైనా వినాశకరమైన యుద్ధం చెలరేగే వాతావరణం అలుముకున్నది. ఈవిధంగా జాతీయోన్మాదం, ఆధిపత్యవాదంతో యుద్ధానికి కాలుదువ్వుతున్న మోదీ ప్రభుత్వ విధానాలని, కార్మికవర్గం వ్యతిరేకించాలి. ఈ ప్రాంతంలో దురాక్రమణపూరిత యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ శాంతి పరిరక్షణకోసం సాగవలసిన పోరాటానికి కార్మికవర్గం అగ్రభాగాన నిలబడాలి. ప్రజలపై హింసాకాండను జరిపే టెర్రరిజాన్ని నిరోధించడానికి తగిన చర్యలు తీసుకోవాలనీ ,దానికి తగిన చర్యలు తీసుకోవాలనీ, దానికి బాధ్యులైనవారిని కనిపెట్టి తగిన విధంగా శిక్షించాలనీ ఇలాంటి హేయమైన దాడులనుండి ప్రజలకు రక్షణను, భద్రతను కల్పించాలని కార్మికవర్గం ప్రభుత్వాన్ని డిమాండు చేయాలి. అదేసమయంలో మన పొరుగు దేశాలలో మోడీ ప్రభుత్వం టెర్రరిజాన్ని, వేర్పాటువాదాన్ని రెచ్చగొడుతున్నరనేని ఒక బహిరంగ రహస్యం, దేశంలోని దురహంకార పూరితమైన ప్రచార సాధనాలు ఈ విభానాలను బాహాటంగా సమర్థిస్తూ బ్రహ్మరథం పడుతున్నాయి. పొరుగు దేశాలను దెబ్బతీసే ఈ విధానాలను రద్దుచేసి విచ్ఛిన్నకర కార్యక్రమాలన్నింటినీ ప్రభుత్వం తక్షణమే నిలిపి వేయాలని కార్మికవర్గం ప్రభుత్వాన్ని డిమాండు చేయాలి. పొరుగుదేశాలతో సమానత్వం, స్నేహసహకారాలు, ఇచ్చిపుకొనే ధోరణుతలతో కూడిన సుహృద్భావంతో చర్చలు జరిపి విబేధాలన్నింటినీ పరిష్కరించుకోవాలని కార్మికవర్గం డిమాండు చేయాలి. 143 కోట్ల భారత జనాభాలో 90 కోట్లమంది గ్రామీణ ప్రాంతాలలోనే నివసిస్తున్నారు. వారిలో గణనీయమైన భాగం భూస్వామ్య విధానం అణచివేత క్రింద నలిగి పోతున్న గ్రామీణ పేదలే. వారు భూమికోసం తహతహలాడుతున్నారు. అదే వారి మౌలికమైన డిమాండు భూస్వామ్య విధానాన్ని రద్దుచేసి కష్టజీవులైన గ్రామీణ పేదలకు పంచినప్పుడే ఈ సమస్య పరిష్కారం సాధ్యం గ్రామీణ పెదల ఈ మౌలిక డిమాండును. దానికోసం వారు జరుపుతున్న పోరాటాలను కార్మికవర్గం బలవరచాలి. మనదేశ ప్రజలు అత్యంత నిరంకుశ పాలనను ఎదుర్కొంటున్నారు. ఇది అప్రకటిత అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) తప్ప మరొకటి కాదు అనేకానేక నిర్బంధచట్టాలను, సంస్థలను ప్రయోగించి ప్రజాస్వామిక శక్తులను నిర్బంధించటం, చివరికి పాలక పార్టీని వ్యతిరేకిస్తున్న రాజకీయ ప్రత్యర్థులను కూడా అరెస్టు చేయటం, దీర్ఘకాలం బంధించటం సర్వసామాన్యమైపోయింది. చట్టవిరుద్ధమైన చిత్రహింసలు, బూటకపు ఎన్ కౌంటర్లు నిత్యకృత్యమైనాయి. జమ్మూ-కాశ్మీరులో, ఈశాన్య రాష్ట్రాలలో ప్రజలు స్వయంప్రతిపత్తి (అటానమీ) నుండి మొదలుకొని స్వయం నిర్ణయహక్కు వరికూ వివిధ డిమాండ్ల సాధనకొరకు పోరాడుతున్నారు. వారిని అణచివేయటానికి లక్షలసంఖ్యలో సైన్యాలను అర్థసైనిక బలగాలను ప్రయోగిస్తున్నారు. దేశంలోని వివిధ జాతులకు ఉండవలసిన రాజకీయ ఆర్థిక, భాషా, సాంస్కృతిక హక్కులు లేకుండా చేస్తున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో భూమి, భుక్తి ఉపాధికోసం పోరాడుతున్న గిరిజనుల పోరాటాలను అణచివేయటానికి సాయుధబలగాలను ఉపయోగిస్తున్నారు. ఈ పరిస్థితులను చూసినప్పుడు దేశమంతటా ప్రజలకు నిజమైన ప్రజాస్వామ్యంకావాలని డిమాండు చేయటం నేటి తక్షణ అవసరం. ఒక్కమాటలో చెప్పాలంటే- దేశంలో భూమి, ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం కోసం సాగుతున్న ఈ పోరాటాలను నడపటంలో కార్మికవర్గం అగ్రభాగాన నిలబడాలి. జాతీయ దురహంకారాన్ని ఆధిపత్యవాదాన్ని, యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ పొరుగుదేశాలతో శంతి, స్నేహం, సహకారాలను సాధించటంకోసం సాగే పోరాటం ఇందులో భాగం కావాలి. ఈ మహత్తర కార్యక్రమానికి కార్మికవర్గం ముందుకు వస్తుందని మేము విశ్వసిస్తున్నాము. మనదేశ కార్మికవర్గం ముందున్న ఈ చరిత్రాత్మకమైన కర్తవ్యనిర్వహణలో జూలై 9వసార్వత్రిక సమ్మె ఒక మైలురాయిగా ఉండాలని కోరుకుంటున్నాము. 2025 జూలై 9వ తేదీన జరిగే అఖిలభారత సార్వత్రిక సమ్మెను బలపరచవలసిందిగా అన్ని వర్గాల ప్రజలకు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాము.

# ఘనంగా కడియం జన్మదిన వేడుకలు

**స్టేషన్ ఘన్ పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు.ఈ కార్యక్రమంలో గర్మిళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.**




**భద్రకాళి దేవాలయంలో 11 రోజులకు చేరుకున్న శాకంబరి మహోత్సవాలు**

**వరంగల్ జై భీమ్ న్యూస్**

కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర చిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు పదమూడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం? 05-00లకు నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట తిథిమండల దేవతా యజనంలో భాగంగా కా క్రమాన్ననుసరించి అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని “మాత్రా” గాను షోడశీ క్రమాన్నీ అనుసరించి జ్ఞానశక్తిని “సర్వమంగళ” గాను అలంకరించి పూజారాధనలు జరిపారు. దశమహావిద్యలలో అద్యవిద్యయైన సపర్యా క్రమంలో త్రయోదశికి అధిదేవత మన్మథుడు పంచతన్మాత్రల నుండి పంచభూతములు పుట్టినవి. పంచభూతముల యందు అనగా ఆకాశ వాయు. తేజో జల, పృథ్వీ యందు వాటి సూక్ష్మాంతరములైన గుణములు వరుసగా శబ్ద, స్పర్శ రూప, గంధముల రూపమున అమ్మవారు వ్యాపించి యున్నది. అట్టి సమస్త జీవుల సర్వేంద్రియుల యందు ఆధార శక్తియై అమ్మవారు వ్యాపించి యున్నది. అట్టి అమ్మవారి యొక్క ఒక్క విభూతియే ఈ మాత్రా సర్వమంగళా నిత్యా అమ్మవారు భక్తులకు సమస్త మంగళములను, శుభములను ప్రాప్తింపజేస్తుందని ఆలయ ప్రధానార్థకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఈ నెల 10న గురువారం రోజున తెల్లవారుజామున గం. 03-00ల నుండి నిత్యాహ్నికం నిర్వర్తింపబడిన అనంతరం అమ్మవారికి పలువిధములైన శాకములతో శాకంభరీ అలంకారము ప్రారంభమగును అట్టి అలంకారము ఉదయం గం. 09-00ల వరకు జరుగును. అలంకారము జరుపుచున్న సందర్భములో భక్తులు అమ్మవారిని దర్శించుకొనుట వీలువడదు. అమ్మవారి అలంకారమునకు సుమారు 6 గంటల వ్యవధి పట్టును. అలంకారము అరుపుచున్న సందర్భములో అమ్మవారిని దర్శించుకొనుటకు వీలుకాదు అలంకారము జరుపబడిన పిమ్మట పూజానంతరం ఉదయం గం॥ 09-00ల నుండి సర్వదర్శనమునకు భక్తులను అనుమతించబడును. భక్తుల సౌకర్యార్థం సర్వదర్శనంతో పాటు విశిష్ట దర్శనం, అతి శీఘ్రదర్శనం, ధర్మ దర్శనం క్యూలైన్లు యధాపూర్వం ఏర్పాటు చేయడమైనది. ఈ నెల 10న గురువారం రోజున ఉదయం గం. 09.00ల నుండి మాత్రమే భక్తులకు శ్రీ భద్రకాళి అమ్మవారి శాకంభరీ విశ్వరూప దర్శనం ప్రారంభమై రాత్రి వరకు ఉండును. ఈ సందర్భంగా భక్తుల రాకను పురస్కరించుకొని చేయవలసిన భద్రతా ఏర్పాట్లు ప్రభుత్వ శాఖల నుండి జరుపబడ్డాయి. ఈ నెల 10న గురువారం రోజున ఉదయం గం. 11-00లకు వ్యాసపూజ, మహాపూర్ణాహుతి, బనిప్రధానం, అవబృథంతో శాకంభరీ ఉత్సవ పరిసమాప్తి జరుగుతుంది. మంగళవారం రోజున శ్రీ లక్ష్మీవెంకటేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో సుమారు 10 వేలమంది భక్తులు అమ్మవారికి కూరగాయలు సమర్పించుటకు వరంగల్ ఓసిటీ నుండి భద్రకాళి దేవాలయము వరకు భారీ ర్యాలీగా తరలివచ్చి సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి. దేవాలయ ధర్మకర్తలు తనుపునూరి వీరస, మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, నార్ల సుగుణ, తొగరు క్రాంతి, బింగి సతీష్, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం దేవాలయములో భక్తులకు ఏర్పాటు చేసిన నూతన క్యూలైన్లు బారికేడింగ్ పరిశీలించిన వరంగల్ ఏ.ఎస్.పి శుభం ప్రకాష్, మట్వాడ సిఐ తుమ్మ గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బల్మురు వెంకట్‌ని కలిసిన కమలాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు

**హన్మకొండ జిల్లా (కమలాపూర్) జై భీమ్ న్యూస్**

హుజురాబాద్ పట్టణంలో తెలంగాణ టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నర్సింగరావు మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు కమలాపూర్ మస్తు శాఖ చైర్మన్ అబ్బాయి పోయిన అనిల్ తడక ప్రవీణ్ మాచర్ల కార్తీక్ జనగాని కార్తీక్ లు. ఈ సందర్భంగా స్వచ్ఛ శాఖ చైర్మన్ అనిల్ మాట్లాడుతూ మండలంలోని కొన్ని గ్రామాలలో బస్సు సౌకర్యం కల్పించమని విద్యార్థిని విద్యార్థులు బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రావలసిన చెక్కులను బాధితులకు అందించడంలో మీ తోడ్పాటును అందించాలని వెంకట్ ని కోరడం జరిగింది.



## వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య ఆధ్వర్యంలో 250 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక

**ఇతర పార్టీ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన తెలంగాణ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్**



**కరీంనగర్ జిల్లా(కమలాపూర్) జై భీమ్ న్యూస్**

హుజురాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ నర్సింగరావుని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్ ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గం ఎన్.ఎస్.యు.ఐ ప్రెసిడెంట్ బోయిని హనుమాన్ ప్రసాద్, కమలాపూర్ మత్స్యశాఖ చైర్మన్ అబ్బర బోయిన అనిల్, తడక ప్రవీణ్, మాచర్ల కార్తీక్, జనగాని కార్తీక్ లు మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని అభివృద్ధి పనులకు కొంత నిధులను మంజూరు చేయమని, కొన్ని గ్రామాలలో బస్సు సౌకర్యాలను మెరుగు పరచమని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన వేంకట్ బల్మూరి. అనంతరం దేశిని ఐలయ్య గౌడ్ ఆధ్వర్యంలో కమలాపూర్ మండలంలోని ఇతర పార్టీలకు చెందిన దాదాపుగా 250 మంది నాయకులను, కార్యకర్తలను చేర్పించడం జరిగింది.

## కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మెకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సంఘీభావం

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జాతీయ కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మెకు సంఘీభావం తెలుపుదాం
కార్మిక హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వ చట్టాలను వ్యతిరేకిద్దాం
Telangana Union of Working Journalists (IJU) Hanamkonda District

దేశవ్యాప్తంగా జూలై 9న కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపునకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, హౌసింగ్, వెల్ఫేర్ రాష్ట్ర కన్వీనర్ వల్లాల వెంకట రమణ, జిల్లా అధ్యక్షకార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, పెండెం వేణు మాధవ్, జాతీయ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. కుమారస్వామి, ఎం.రజినీకాంత్, నల్లాల బుచ్చిరెడ్డి, నార్లగిరి యాదగిరి, కొండం రవీందర్ రెడ్డి, గుంటి విద్యాసాగర్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు వేముల నాగరాజు,బొల్లారపు సదయ్య ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపుల చట్టాలతో పాటు 44 చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కార్మిక సంఘాలు చేస్తున్న ఆందోళనకు మద్దతు ఇస్తున్నట్లు తెలియజేశారు. సమ్మెలో జర్నలిస్టులంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.హనుమకొండ నగరంలోని జర్నలిస్టులందరూ జూలై 9న బుధవారం కేంద్ర కార్మిక సంఘాలతో పాటు జరిగే ఆందోళనలో పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు. కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహించే ధర్నాలు, ప్రదర్శనలు ఇతర ఆందోళన కార్యక్రమాల్లో భాగస్వాములం కావడం ద్వారా కార్మికుల ఐక్యతను ప్రదర్శించాలన్నారు. జర్నలిస్టులకున్న వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపు చట్టాల పునరుద్ధరణతో జర్నలిస్టు వృత్తి ప్రమాణాలను కాపాడుకునేందుకు అందరూ ఐక్యంగా నిరసన తెలపాలని వారు కోరారు.

# సంక్షేమ సామ్రాట్ వైయస్ఆర్

**ఐనవోలు, (జై భీమ్ న్యూస్) :**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి సందర్భంగా..మండల కేంద్రంలో మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ...పాలకుడికి మనసుంటే ప్రజలకు ఎంత మేలు చేయవచ్చో చేతల్లో చూపించారన్నారు. సమగ్రాభివృద్ధివైపు ఎలా పరుగులెత్తించవచ్చో దేశానికే చాటిచెప్పారన్నారు. వైయస్ఆర్ అనే పదం వినగానే స్వచ్ఛమైన చిరునవ్వు మన కళ్ల ముందు సాక్షాత్కరిస్తుందన్నారు.నమస్తే అక్కయ్యా.. నమస్తే చెల్లెమ్మా.. నమస్తే తమ్ముడూ.. అని ఆప్యాయంగా పిలిచే పిలుపు మన చెవుల్లో ఎప్పటికీ ప్రతిధ్వనిస్తూనే ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కొత్తూరి ప్రతాప్,ఐనవోలు మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బరిగల భరత్ (కన్నీ), గ్రామపార్టీ యూత్ అధ్యక్షులు తాటికాయల ప్రశాంత్,ఎమ్మార్పిస్ మండల అధ్యక్షులు చింత అశోక్,సీనియర్ నాయకులు కొనుకటి శంకర్ రెడ్డి, పెండ్లి సంపత్,అద్దెంకి రమేష్, మదూరి రఘు,గడ్డం శ్రీకాంత్, బరిగల కనక రత్నం,బరిగల రాజయ్య, బరిగల (చింత) శ్రీను,బరిగల సుధాకర్,బరిగల కుమార్,బరిగల నాగరాజు, బరిగల హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# సవాళ్లతో సాధించేదేముంది

**10 సంవత్సరాల పాలనను 18 నెలలపాలనతో పోలుస్తున్నారు**
**రాజకీయంలో విమర్శలు ఉండాలి గాని పగలు,ప్రతికారాలు ఉండకూడదు**
**చదువుకున్న మేధావులు రాజకీయాలను తప్పుతోవ పట్టించొద్దు**
**కాంగ్రెస్ బీఆర్ఎస్ పాలనలను ప్రజలే నిర్ధారించుకుంటారు**
**అర్ధరహితమైన ఆలోచనలతో సమాజానికి మేలు జరగదు**
**ప్రజల ఆలోచనలకు సరితూగే విధంగా సాగేదే ప్రజా పాలన**
**గుంటీ స్వప్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు**

హన్మకొండ (జై భీమ్ న్యూస్)

రైతు సంక్షేమానికి మేలుకరంగా కొనసాగించబడేది రైతు భరోసా రైతుబంధు రైతు భరోసా రెండు రైతులను కష్ట కాలంలో ఆదుకోవడానికి ప్రభుత్వాలు తీసుకువచ్చిన ప్రతిష్టాత్మక పథకాలు. రైతు పంట సాగు బడికి రైతుబంధు రూపంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుకు మేలు చేశామని రైతు ప్రభుత్వమని చెప్పుకునీ ఉన్నత స్థాయిలో ప్రచారం చేసుకున్నారు. రైతులకు ఆసరాగా నిలుస్తుంది అంటూ రైతు వ్యవసాయ సాగుబడి విస్తీర్ణానికి ప్రతి ఎకరానికి రైతు భరోసా అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వము నేడు రైతు భరోసా పథకాన్ని కొనసాగిస్తున్నారు. రైతుబంధు రైతు భరోసాలను కొనసాగిస్తున్న తాజా, మాజీ ప్రభుత్వం రైతుబంధు పేరుమీద, రైతు భరోసా మీద టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఇరువురు పత్రికాముఖంగా సవాళ్లు పెను సవాళ్లు విసురుకొని తెలంగాణ రాష్ట్ర రాజకీయాలను ఒక్కసారిగా వేడి వాతావరణంతో హోరెత్తించారు. రాష్ట్ర రైతు ప్రయోజనాల దృష్ట్యా మొదట రైతుబంధు పథకాన్ని పరిశీలించినట్లయితే తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాల తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం 73 వేల కోట్ల రూపాయలను రైతులకు అన్ని దశలలో అందించినట్లు రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల గణాంకాల ఆర్థిక శాఖ వివరాలు వెల్లడిస్తున్నాయి. 18 నెలల పాటు ప్రభుత్వంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వము అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రైతు రుణమాఫీని చెల్లించడంతోపాటు మొదటి దశలో పాత గుణాంకాల రైతుబంధు జాబితాలో కలిగిన రైతులకు రైతు భరోసా చెల్లిస్తూనే ధరణి చట్టం మార్పిడి సంభవించడంతోనే ఏర్పడిన భూభారతి చట్టం సహాయంతో రెండవ దఫా రైతు భరోసాను రైతులకు అందించి రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వము చిత్తశుద్ధితో పనిచేస్తుందని ప్రచారం కొనసాగిస్తున్నారు. భూభారతి చట్టం పేరు మీద రెవెన్యూ అధికారుల పుణ్యమా అని సామాన్యులకు ఉన్న కాస్త భూమిని పహానిలు మార్చేస్తూ పాస్ పుస్తకాలు మంజూరు చేయకుండా రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ పిచ్చివాళ్లను చేసి తిప్పుకుంటూ రైతులను అరిగోస పెడుతున్నారని తెలంగాణ రైతాంగం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్న మాటను విని తెలంగాణ ప్రభుత్వము తక్షణమే పరిగణలోనికి తీసుకొని సన్న కారు రైతులకు సామాన్య రైతులకు కౌలు రైతులకు భూమిలేని సామాన్య కుటుంబాలకు సంవత్సరానికి 12,000 చెల్లిస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చి తెలంగాణ ప్రభుత్వము మాట నిలుపుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలకు రైతాంగం తరపున విన్నవిస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి రైతు పండించిన ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల చొప్పున బోనస్ ప్రకటించడం ఒక్కొక్క ఎకరానికి సుమారు 12 నుంచి 15వేల రూపాయల వరకు రైతుకు లబ్ధి చేకూర్చబడగా గతంలో రైతు కొనుగోలు కేంద్రంలో దళారుల వ్యవస్థను రూపుమాపడానికి తరుగుల పేరు మీద అవినీతి అక్రమాలు జరగకుండా ఉండడం కోసము గతంలో గోదాములు లేని రైతు కొనుగోలు కేంద్రాల కోసం అధికార యంత్రాంగం దళారీ యంత్రాంగం ఏకమై ధాన్యం కొనుగోలు చేశామని నిధులు దోచుకొనగా రాష్ట్రవ్యాప్తంగా వందల సంఖ్యలో క్రిమినల్ కేసులు నమోదు చేయబడగా వాటన్నింటినీ రూపుమాపుతూ ముందుచూపుతో, దూర దృష్టితో ఉమ్మడి జిల్లాల వారీగా కొనుగోలు కేంద్రాల పరిశీలన చేయుటకు ప్రభుత్వ ఉన్నతాధికారులను ప్రత్యేక అధికార హోదాలో నియమించి జిల్లా ప్రభుత్వ అధికారుల యంత్రంగాలతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రత్యేక విచారణ అధికారులుగా ప్రభుత్వ అధికార హోదాలో ప్రత్యేక అధికారులను నియమించుకొని సామాన్య రైతులకు అండగా నిలబడడమే కాకుండా రైతు భరోసా సజావుగా సాగడానికి రైతులకు పూర్తి భరోసాను నింపుతున్నది. భూభారతి చట్టం పేరు మీద సవరణలలో ఉన్న పాస్ పుస్తకాలను రికార్డుల ఆధారంగా పరిశీలింప చేసి రైతులకు న్యాయం చేసి రైతు భరోసాను కల్పించినట్లయితే తెలంగాణ రాష్ట్రంలో కొనసాగ పడుతున్న రైతు భరోసాకు లక్షల సంఖ్యల్లో రైతుల వద్ద నుండి సంపూర్ణ మద్దతు లభిస్తుంది. రైతుబంధు సృష్టించిన విధ్వంసాన్ని రైతు భరోసా రూపంలో సామాన్య రైతులకు మేలు చేయడము రెవెన్యూ అధికారులకు గిట్టుబాటు కాక కొన్నిచోట్ల అద్భుతంగా కొనసాగించబడుతున్న రైతు భరోసాపై కూడా విమర్శలకు తావు ఇచ్చే విధంగా దుష్ప్రచారాలు సాగుతుండడం కొంతమంది రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. పది సంవత్సరాలపాటు రైతు బంధు సాధించలేని ఘనత 18 నెలలలో కాంగ్రెస్ పార్టీ రైతు భరోసాతో సాధిస్తుండడంతో ఉలిక్కిపడి లేచిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రైతుల మనస్సును తప్పుదోవ పట్టించడం కోసం రైతు భరోసా పై అపద్దాలను వాస్తవం అంటూ సీఎం రేవంత్ రెడ్డి పై తప్పుడు ప్రచారాలు చేయడము ఇకనైనా మానుకుని బుద్ధిగా ఉండాలని తెలంగాణ రైతాంగం సురాచిస్తోంది. రాజకీయంలో రైతుకు జరుగుతున్న మేలేదో...... నటనేదో ?నిజమేదో? రైతుబంధు రైతు భరోసాలు ఎప్పుడో తేల్చేసాయని ఏమీలేని దానికి కిరికిరి పెట్టి రైతుల తరపున కొట్లాడుతున్నామంటే ఏం మాట్లాడాలో తోచకుండా పోతుంది? ఇంతకాలం ధరణిలో చెడును ఆస్వాదించిన రైతులు రైతు భరోసాతో మంచిని ఆస్వాదించడం ప్రతిపక్షాలకు గిట్టుబాటు కాలేక బాధలో ఉన్నట్లు అర్థమవుతుంది. రైతు బీమా పేరు మీద చనిపోయిన రైతులకు ఐదు లక్షల రూపాయల చొప్పున నేరుగా చెల్లించే పథకాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని బిఆర్ఎస్ నేత కేటీఆర్ అంగరంగ వైభవంగా చెప్పుకొస్తుండగా ఏకకాలంలో రైతుకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని రైతు రుణమాఫీ చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తున్నారు. రైతుబంధు పేరుమీద సాధారణమైన,సామాన్యమైన రైతులకన్నా భూ ఆసాములకు, రాజకీయ నాయకులకు ,సాగు బడికి అనుకూలంగా లేని భూమి భూవిస్తీరాలకు కూడా రైతుబంధు సొమ్మును ఎక్కువ మొత్తంలో దుబారాగా ఖర్చు చేసి దానిని సాధారణమైన రైతుల సహాయార్థం రైతుబంధును కొనసాగించామని బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పుకుంటూ ఉండడం అర్ధరహితంగా ఉంది. 2014, 2018 రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ లక్ష రూపాయలు రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని రైతులకు మాట ఇచ్చి మోసగించినందున 10 సంవత్సర కాలంలో సుమారుగా 8 వేల మంది రైతులు బలవర్మ రణాలకు పాల్పడి తనువు చాలించారని తెలంగాణ వ్యవసాయ శాఖ గణాంకాలు తెలుపుతున్నాయి. దానితోపాటు అనర్హులకు రైతు బంధు చెల్లించడం ప్రభుత్వం నిర్ధారించిన పంటను మాత్రమే రైతులు పండించాలని మాజీ సీఎం కేసీఆర్ రైతులకు హుకుం జారీ చేయడము రైతు మనోభావాలు పూర్తిగా దెబ్బతిని సగం మంది రైతులు పంట వేయలేక కొంతమంది రైతులు అప్పులు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటే రైతు భీమా పేరు మీదనైనా ఐదు లక్షల రూపాయలు వస్తాయేమోనని ఆత్మహత్యలు చేసుకున్నారు. 10 సంవత్సర కాలంతోపాటు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరను ప్రకటించడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతర ఉద్యమాలు పోరాటాలు చేసింది వాస్తవం కాదా? ప్రభుత్వ అధికారిక రైతు మిల్లుల గోదాంలో పాటు ప్రైవేటు రైసు మిల్లుల గోదాములు యాజమాన్యంతో అన్ని జిల్లాల కలెక్టర్ల సమక్షంలో సమావేశాలు నిర్వహించి ఏకకాలంలో రైతు పండించిన వరి ధాన్యపు గింజలను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చిన కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందుల పాలు చేయడంతో ప్రభుత్వంపై తిరగబడి చేసిన రైతులను కేసులు పెట్టి అక్రమంగా రెస్టులు చేసి బేడీలు వేసి జైల్లోకి పంపిన ఘటనలు తెలంగాణ రైతాంగం ఇప్పటికి మర్చిపోలేదు. అన్నింటికన్నా ప్రాముఖ్యంగా ప్రైవేటు రైసు మిల్లుల గోదాముల అసోసియేషన్ రైతు ధాన్యములు కొనుగోళ్ల పేరు మీద తరుగు రూపంలో రైతుకు నష్టం చేయడంతో పండించిన పంటకు కనీస పెట్టుబడి సొమ్మును దక్కించుకోలేక పోయిన రైతులు అనేక మానసిక వేదనలకు గురి అయ్యారు. గడిచిన 10 సంవత్సరాల బిహారి సమయంలో సుమారుగా 6 సార్లు తీవ్రమైన తుఫాను ప్రభావంతో రైతులు పండించిన పంటలన్నీ మునిగిపోయి తీవ్రమైన పంట నష్టం జరిగిన రైతులకు నష్టపరిహారం సకాలంలో చెల్లించడంలో పూర్తిగా విఫలమైన బీఆర్ఎస్ ప్రభుత్వం అట్టి సొమ్మును పంట నష్టహార పరిహార రూపంలో రైతులకు చెల్లించిందో లేదో కూడా తెలుసుకోలేని పరిస్థితులను మిగిల్చింది. రైతుల పేర్లు చెప్పి 24 గంటల కరెంట్ అందిస్తాము ఇతర రాష్ట్రాలతో ఒప్పందం కుదుర్చుకొని ఎక్కువ శాతం మెగావాట్ల యూనిట్లు కరెంటును వ్యాపార రంగాలకు సరఫరా చేశారు అని అప్పటి కాలంలో ఆరోపణలు కూడా పెద్ద ఎత్తున వచ్చాయనిడంలో సందేహం ఏమీ లేదు? ఈ విధంగా టన భీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలం పాటు తెలంగాణ రైతంగానికి చేసిన మేలు ఎంతో...... కీడు ఎంతో తెలంగాణ రైతాంగంతో పాటు తెలంగాణ ప్రజలు గమనించి అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రైతు భరోసాను ఎన్నికల హామీలో భాగంగా రైతులకు అందిస్తున్నామంటూ రైతు భరోసా పథకాన్ని అమలులో కొనసాగిస్తున్న క్యాబినెట్ సమావేశంలో క్యాబినెట్ తీసుకున్న ప్రధానమైన నిర్ణయంతో రైతుల మొహంలో ఉన్న ఆనందం కాస్త సన్నగిల్లిన అవసరం ఎంతైనా ఉంది. అప్పటికే క్యాబినెట్లో తీసుకుని ఆమోదించిన ప్రధానమైన నిర్ణయము తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయానికి అనుకూలంగా ఉన్న ప్రతి ఎకరానికి రైతు భరోసాను చెల్లిస్తామని నిర్ధారించడం సామాన్య రైతులకు జరిగిన మరొక మూసంగా తెలంగాణ రైతులు భావిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సేకరించిన నిపుణుల సూచనల ఆధారంగా రైతు భరోసా 5 ఎకరాలకు మాత్రమే కుదించి ఎక్కువ శాతం సామాన్య రైతులకు రైతు భరోసాని చెల్లించాలని 90 శాతం మంది రైతులు ఆశగా ఎదురుచూసినప్పటికీ నేటికీ దాని ఫలితము విరుద్ధమైన కారణాలతో కొనసాగపడుతూ 5 ఎకరాల లోపు ఉన్న రైతులకు ఎక్కువ నష్టం జరుగుతూ పాత పద్ధతిలోని వందల ఎకరాలు కలిగిన భూస్వాములకు మేలు చేసే విధంగా ఉంటున్నప్పుడు రైతుబంధు, రైతు భరోసా రైతులకు మేలు చేయడంలో సామాన్య రైతుల కన్నా ధనికమైన రైతులకే దోచి పెట్టినట్టుగా తెలంగాణ రైతంగం భావిస్తోంది. ఇరు ప్రభుత్వాలు ప్రతిష్టాంశంగా తీసుకున్న రైతు సంక్షేమం ధరణి పేరు మీద రైతు అసైన్డ్ భూములను ప్రభుత్వ ఆధీనంలోనికి తీసుకొని లక్షల ఎకరాల భూమిని రైతుబంధు చేదించకుండా ప్రోహిబిటెడ్ లిస్టులో పెట్టి బహుజన ఎస్సీ, ఎస్టీ ,బీసీ రైతులను పెద్ద సంఖ్యలో మోసం చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయ రంగానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉండేది సంవత్సర కాలంలో రెండు పంటలకు గాను రైతు వ్యవసాయానికి నీళ్లు అందించే బాధ్యతను నాటి ప్రభుత్వాలు చాలెంజ్గా తీసుకునేది ఇరు ప్రాంతాలలో సాగుబడి చేపడుతున్న వ్యవసాయానికి చెరిని నీటి మాటలను పంచుకొని వ్యవసాయానికి పెద్ద పీట వేసేవారు. రెండు రాష్ట్రాలుగా విడిపోయినంక అనాలోచితమైన నిర్ణయాలతో నీటి సమస్యలతో పరిష్కరించుకోవలసిన ప్రభుత్వాలు ధనార్జన గేయంగా పెట్టుకొని కొత్త ప్రాజెక్టుల నిర్మాణాలతో ప్రభుత్వాల సొమ్మును కొల్లగొట్టారు. కేటీఆర్ అనే నాయకుడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంగ్లీష్ మీడియం చదువుకున్న ఉన్నతవంతమైన పరిజ్ఞానవంతుడు అని మేధావులు భావిస్తుండగా పది సంవత్సరాల పాటు రైతులకు చేసిన మేలు ఎంతో గణాంకాల ఆధారాలను తన సోషల్ మీడియా మరియు ఎక్స్ ఆధారంగా తెలంగాణ సమాజానికి తెలియజేస్తూ ప్రస్తుత తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ స్వీకరిస్తామంటూ ఢిల్లీకి ఎందుకు పారిపోయాడంటూ ఎగతాళిగా మాట్లాడడం. లోతుగా గమనించినప్పుడు పది సంవత్సరాల పాటు రైతాంగం పేరున మూసాలకు పాల్పడి ఒక్కరోజు కోసం ఇంత గాబరా పడితే ఎట్లా అంటూ తెలంగాణ ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు? రాజకీయాలలో సవాళ్లు ప్రతి సవాళ్లు సర్వసాధారమైనప్పుడు తెలంగాణకు మీరు దళిత ముఖ్యమంత్రిని చేస్తానని మాట మరిచినందుకు దళిత ఉప ముఖ్యమంత్రిని అకారణంగా తొలగించిన చరిత్రలు మేము జ్ఞాపకం చేయాల్సి వస్తుంది. ఢిల్లీకి వెళ్లి వచ్చాక రోజు మొత్తం డిబేట్లో కూర్చోబెట్టుకొని రైతుల సమస్యలన్నీ పేపర్ మీద రాసుకుని కేటీఆర్ చదువుతూ ఉంటే సీఎం రేవంత్ రెడ్డి ఒక్కొక్క ప్రశ్నకు నాలుగేసి సమాధానాలు సమర్థవంతంగా తెలుపగలడని తెలంగాణ రైతులే కేటీఆర్ 'కి ప్రతి సవాల్ విసురుతున్నారు? అయ్యా జర ఆగండి తొందరగా పడకండి అంటూ తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారు.



# రాజమౌళి..మహేశ్ బాబు కాంబో

**సినిమాపై కనిపించని ప్రచారం**

రాజమౌళితో సినిమా చేస్తున్న హీరోలు మధ్యలో మరో ప్రాజెక్ట్ చేయకూడదు. ఇది జక్కన్న మొదటి రూల్. బాహుబలి సమయంలో ప్రభాస్, ఆర్ఆర్ఆర్ సినిమా చేస్తున్నప్పుడు ఎన్టీఆర్, రామ్ చరణ్ మరో సినిమా చేయలేదు. కాకపోతే గెస్ట్ రోల్ అని చెప్పి జక్కన్న దగ్గర స్పెషల్ పర్మిషన్ తీసుకొని ఆచార్య చేశాడు చరణ్. ఇప్పుడు ఎస్ఎస్ఎంబి29 కోసం మహేశ్ బాబు బల్క్ డేట్స్ ఇచ్చేశాడు. ఈ సినిమా తప్పితే మరో సినిమా చేయడం లేదు. అంతే కాకుండా ఈ సినిమాకు సంబంధించి బయట ఒక్క మాట కూడా మాట్లాడడం లేదు మహేశ్ బాబు. కానీ మిగతా స్టార్స్ మాత్రం రాజమౌళి రూల్స్ బ్రేక్ చేస్తున్నట్టే కనిపిస్తోంది. మహేశ్‌బాబు తప్ప ప్రియాంక చోప్రా, పృధ్వీరాజ్ సుకుమారన్ సమయం వచ్చినప్పుడల్లా మూవీ మాట్లాడుతునే ఉన్నారు. తాజాగా ప్రియాంక చోప్రా మహేశ్‌బాబు సినిమా గురించి ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. 'ప్రస్తుతం హాలీవుడ్ సినిమాలతో తీరిక లేకుండా గడుపుతున్నా. కానీ ఇండియాను, హిందీ సినిమాలను చాలా మిస్ అవుతున్నాను. అప్పుడప్పుడు నా సొంత ఇంటికి దూరమయ్యాననే భావన కలుగుతుంటుంది. కానీ ఇప్పుడు ఓ ఇండియన్ ప్రాజెక్ట్ చేస్తున్నాను. ఆ సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను' అంటూ చెప్పుకొచ్చారు. గతంలో పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా పలు సందర్భాల్లో ఎస్ఎస్ఎంబీ 29 గురించి మాట్లాడారు. రాజమౌళి సినిమా ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. దాని గురించి ఇప్పుడేం మాట్లాడలేనని అన్నారు. కానీ తాను ఈ సినిమాలో ఏడాది క్రితమే భాగమయ్యాను. అప్పటినుంచి ఈ ప్రాజెక్ట్ కోసం వర్క్ చేస్తున్నానని తెలిపారు. కానీ మహేశ్ బాబు మాత్రం జక్కన్న గీసిన గీత దాటడం లేదు. ఎస్ఎస్ఎంబీ 29 గురించి బాబు మాట్లాడిన సందర్భాలు లేవు. లుక్ విషయంలోను లీక్ కాకుండా చాలా జాగ్రత్తగా వ్యవహరించాడు. విదేశాల్లో - ట్రైనింగ్‌కు వెళ్లినా కూడా ఎలాంటి లీకేజీ బయటికి రానివ్వలేదు. పూజా కార్యక్రమాలు జరుపుకున్నా, షూటింగ్ మొదలైనా కూడా ఎక్కడా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఈ ప్రాజెక్ట్ గురించి ఏం చెప్పిన రాజమౌళినే చెప్పాలి అన్నట్టు-గా.. ఫుల్ స్ట్రిక్ట్‌గ్రా ఉంటున్నాడు మహేష్. కానీ ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమా షూటింగ్ మొదలైనప్పటి నుంచి.. ఏదో ఓ రకంగా ఇండైరెక్ట్‌గా పోస్టులు పెడుతునే ఉన్నారు, మాట్లాడుతునే ఉన్నారు. దానికి తోడు లీకేజీలు వదలడం లేదు. ఇప్పటి వరకు రాజమౌళి ఈ ప్రాజెక్ట్ గురించి చెప్పింది ఏమైనా ఉందా అంటే? ఆ మధ్య సింహాన్ని బోనులో బంధించానని, మహేష్ బాబు పాస్‌పోర్ట్ లాక్కున్నాను అంటూ పోస్ట్‌లు చేశాడు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM